


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 293 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 29 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :293 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 29 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# మహిళలకు ఉచిత బస్సు ఆగస్ట్ 15 నుంచే అమలు

- మహిళలకు ఉచిత బస్సు... ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే అమలు: సీఎం చంద్రబాబు
- ఎన్నికల వేళ సూపర్ సిక్స్ హామీలు
- హామీల అమలుకు కసరత్తులు చేస్తున్న కూటమి ప్రభుత్వం
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై నేడు అధికారులతో చంద్రబాబు సమీక్ష



పెన్ పవర్ డెస్క్:ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 'సూపర్ సిక్స్' లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ విద్యుత్ ఆధారిత ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి**

రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్ధత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం**

"బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి.

వివరాలు 2లో..

## ఆన్ లైన్ మోసాలు పెరిగాయి... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- విజయవాడలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత
- సీసీ కెమెరాల ఏర్పాటుతో రాష్ట్రంలో నేరాలు తగ్గాయన్న మంత్రి
- టెక్నాలజీ వాడకంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుందని ప్రశంస
- ప్రతి గ్రామం, వీధి నిఘా నీడలోకి తీసుకురావడమే లక్ష్యమని వెల్లడి
- ఆలయాలు, చర్చిలు, మసీదుల కోసం 28 సురక్షా డివైస్ కిట్ల పంపిణీ
- ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



పెన్ పవర్ డెస్క్:"గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండండి. క్షణికావేశంలో వాటిని క్లిక్ చేస్తే మీ కష్టార్జితం మొత్తం సైబర్ నేరగాళ్ల పాలవుతుంది" అంటూ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలను తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని, సాంకేతి కతను మంచి కోసం ఎంతగా వాడుతున్నామో, చెడుకు కూడా అంతేస్థాయిలో వినియోగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**టెక్నాలజీతోనే నేరాలకు అడ్డుకట్ట**

సైబర్ నేరాలతో పాటు, భౌతిక నేరాలను కూడా సాంకేతిక పరిజ్ఞానంతోనే అరికట్టగలమని మంత్రి అనిత స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల

వివరాలు 2లో..

## తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తప్పిన ప్రమాదం

- జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి మండలంలో తప్పిన ప్రమాదం
- మంత్రి కారును ఢీకొట్టిన మరో కారు
- ఊడిపోయిన కారు టైరు
- మరో కారులో ఇంటికి వెళ్లిన మంత్రి లక్ష్మణ్



తెలంగాణ రాష్ట మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రమాదం నుండి త్రుటిలో తప్పించుకున్నారు జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి మండలం మారుతీ నగర్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై మంత్రి ప్రయాణిస్తుండగా... ఆయన కారును మరో కారు ఢీకొట్టింది. దాంతో ఆయన కారు టైరు ఊడిపోయింది. ఈ ప్రమాదం నుంచి మంత్రి

వివరాలు 2లో..

## నిజాలు బయటపడుతుంటే ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది... మహా న్యూస్ కు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి

- మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల
- ఇది బీఆర్ఎస్ గూండాల పనేనని తీవ్ర ఆరోపణ
- గతంలో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని వెల్లడి
- ట్యాప్ చేసిన ఆడియోను వైవీ సుబ్బారెడ్డి తనకు వినిపించారని వ్యాఖ్య
- నిజాలు బయటపడుతున్నాయనే భయంతోనే దాడులని విమర్శ
- బీఆర్ఎస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..



## ఇంటి నెంబరు కోసం రూ.5 వేలు లంచం.. ఏసీబీ వలలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్

- సుల్తానాబాద్‌లో లంచం తీసుకుంటూ ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు అరెస్ట్
- కొత్త ఇంటికి నంబర్ కేటాయించేందుకు రూ. 5 వేలు డిమాండ్
- బాధితుడి ఫిర్యాదుతో వల పన్ని పట్టుకున్న ఏసీబీ అధికారులు
- అరెస్టయిన వారిలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్
- లంచం అడిగితే 1064కు ఫోన్ చేయాలని ప్రజలకు ఏసీబీ విజ్ఞప్తి
- ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## జర్నలిస్టులను చంపేస్తారా? అవసరమైతే కేటీఆర్ ఇంటికి వెళతా!

- నిరసనకు రాళ్లు, రాడ్లు ఎందుకని ప్రశ్నించిన 'మహాన్యూస్' వంశీ
- మహాన్యూస్ తప్పు చేసి ఉంటే క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని వ్యాఖ్య
- కానీ దాడుల సంస్కృతి ఏమిటని నిలదీత
- నరికేస్తాం, చంపేస్తామని బెదిరించడం ఏమిటని ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాల యంపై బీఆర్ఎస్ వర్గీయులు దాడి చేశారంటూ ఛానల్ ఎండీ వంశీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ దాడిని ఖండించారు. నిరసన వ్యక్తం చేయాలనుకుంటే రాళ్లు, రాడ్లు వంటి ఆయుధాలు ఎందుకు తెచ్చారని ఆయన ప్రశ్నించారు. శాంతియుతంగా

వివరాలు 2లో..



## మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి.. పలువురికి గాయాలు..



పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై చోటు చేసుకున్న దాడి గర్హనీయం. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే తెలియచేసే విధానం ఒకటి ఉంటుంది. ఇందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదు. మహా న్యూస్ ఛానెల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు తప్పనిసరిగా ఖండించాలి. ఈ దాడికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**వివరాల్లోకి వెళితే..**

హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో ఉన్న మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై జూన్ 28, 2025న మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో ఈ దాడి జరిగింది

**దాడి కారణం:**

సోషల్ మీడియా పోస్టుల ప్రకారం, మహా న్యూస్ ఛానెల్‌లో ప్రసారమైన కొన్ని కథనాలు,

వివరాలు 2లో..

## పాకిస్థాన్ లో ఆత్మాహుతి దాడి... 16 మంది సైనికుల మృతి

- ఉత్తర వజీరిస్థాన్‌లో సైనిక కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి
- ఘటనలో 16 మంది పాక్ సైనికులు దుర్మరణం
- 24 మందికి పైగా గాయాలు, వారిలో పౌరులు కూడా
- పేలుడు ధాటికి రెండు ఇళ్ల పైకప్పులు కూలి ఆరుగురు చిన్నారులకు గాయాలు
- తామే దాడికి పాల్పడినట్టు ప్రకటించిన పాకిస్థానీ తాలిబన్లు
- ఆఫ్ఘన్‌లో తాలిబన్ల పాలన తర్వాత పాక్‌లో పెరిగిన హింస



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరోసారి నెత్తురు చిందింది. ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో సైనిక కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థానీ తాలిబన్లు జరిపిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పౌరులతో సహా మరో 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శనివారం జరిగిన

వివరాలు 2లో..

## డిజిటల్ అరెస్ట్ పేరుతో లేడీ డాక్టర్ కు టోకరా... రూ.3 కోట్లు వసూలు!



- ముంబైలో 70 ఏళ్ల వృద్ధ వైద్యురాలికి భారీ సైబర్ మోసం
- డిజిటల్ అరెస్ట్ పేరుతో 8 రోజుల పాటు వర్చువల్ నిర్బంధం
- మనీలాండరింగ్ కేసులో ఇరికిస్తామని నకిలీ ఐపీఎస్ అధికారి బెదిరింపు
- భయపెట్టి విడతలవారీగా రూ.3 కోట్లకు పైగా నగదు బదిలీ
- పోలీసుల దర్యాప్తులో రూ.82 లక్షలు క్రిప్టోలోకి మార్చినట్లు గుర్తింపు
- డిజిటల్ అరెస్ట్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

పెన్ పవర్ డెస్క్:సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పంథాలో అమాయకుల ను మోసగిస్తున్నారు. తాజాగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సాగుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. చట్టం, పోలీసులంటే ఉండే భయాన్ని ఆసరాగా చేసుకుని, ప్రముఖ కేసుల్లో ప్రమేయం ఉందంటూ బెదిరించి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. ఈ తరహా మోసానికి

వివరాలు 2లో..

## అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'.. శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!

- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా
- శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ
- భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఇది తొలి అడుగు అని పేర్కొన్న ప్రధాని
- అంతరిక్షం నుంచి చూస్తే భూమిపై సరిహద్దులే కనిపించవన్న శుక్లా



పెన్ పవర్ డెస్క్:భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో భాగంగా శుక్లా 'భారత్ మాతా కీ జై' అని నినదించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందని కొనియాడారు. "మీరు మిషన్ కోసం భౌతికంగా దేశానికి దూరంగా ఉన్నప్పటికీ, 140 కోట్ల మంది భారతీయుల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు. మీ ఈ చారిత్రక యాత్ర ఒక నూతన శకానికి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సన్యాసమే చివరకు?

**నారాయణ స్వామి మౌనం దేనికి సంకేతం?**

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నారాయణ స్వామి యాక్టివ్ గా ఉన్నారు. మంత్రిగా ఐదేళ్ల పాటు కొనసాగారు. అయితే ఎక్సైజ్ శాఖ మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మద్యం స్కామ్ కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఆయన పత్తా లేకుండా పోయారు. అసలు పార్టీలో ఆయన ఉన్నారా? లేదా? అన్న అనుమానం కలుగుతుంది. నారాయణస్వామి మంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తో పాటు లోకేశ్ మిగిలిన కీలక నేతలందరిపై విమర్శలు చేస్తూ వచ్చే వారు. జగన్ మంత్రివర్గంలో నారాయణస్వామి ఐదేళ్ల పాటు కొనసాగడానికి వెనక కూడా ఆయన సామాజికవర్గంతో పాటు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సన్నిహితుడిగా ఉండటమే కారణం.

**ఐదేళ్లు మంత్రిగానే...**

కళత్తూరు నారాయణ స్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయాల్లోకి వచ్చార. 1994, 1999లో సత్యవేడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2004లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన 2009లో సత్యవేడు నియోజకవర్గం నుండి ఓడిపోయారు.. 2014, 2019 శాసనసభ ఎన్నికల్లో గంగాధరనెల్లూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వై.ఎస్. జగన్ మంత్రివర్గంలో 2019 జూన్ 8న ఉప ముఖ్యమంత్రిగా, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఐదేళ్ల పాటు ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించారంటే జగన్ ఆయనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అర్థమవుతుంది.

**పోటీ చేయకుండానే...**

నాడు చంద్రబాబుపై విరుచుకుపడిన నారాయణస్వామి గత ఏడాది నుంచి పత్తా లేకుండా పోయారు. తాజాగా తిరుపతిలో జరిగిన వైసీపీ కార్యక్రమంలో కనిపించారు. కానీ పెద్దగా యాక్టివ్ గా లేరు అయితే 2024 ఎన్నికల్లో నారాయణస్వామికి చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేయాలని పార్టీ నాయకత్వం కోరినప్పటికీ అందుకు ఆయన అంగీకరించలేదు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఆయన కుమార్తెకు టిక్కెట్ ఇచ్చారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీ నేతలు నారాయణస్వామికి టిక్కెట్ ఇవ్వవద్దంటూ గట్టిగా పట్టుబట్టడంతో జగన్ ఆయనను పక్కన పెట్టారు. అయినా కుమార్తెకు టిక్కెట్ ఇవ్వడంతో కొంత శాంతించిన నారాయణస్వామి ఆమె గెలుపు కోసం పనిచేసినాఫలితం లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని విజయం వరించింది.

**లిక్కర్ స్కాం పై విచారణ జరుగుతున్న సమయంలో...**

అయితే ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ స్కామ్ పై విచారణ జరుగుతున్న సందర్భంగా నారాయణస్వామి మౌనంగా ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అయితే నారాయణస్వామి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అమెరికాలో ఉంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లి వచ్చారని, నియోజకవర్గం క్యాడర్ కు కూడా దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ విచారణ జరుగుతున్న సమయంలో ఐదేళ్ల పాటు ఆ శాఖకు మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మౌనం ఇప్పుడు అధికార పార్టీకి వరంగా మారింది. అయితే ఇక నారాయణ స్వామి రాజకీయాల నుంచితప్పుకునే ఛాన్స ఉందంటున్నారు. రాజకీయ సన్యాసం వైపు స్వామి అడుగులు వేస్తున్నారన్న టాక్ బలంగా వినిపిస్తుంది.

**మహా న్యూస ఛానెల్ కార్యాలయంపై దాడి..**

# పలువురికి గాయాలు..

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి (%దీ=ూ%) నాయకుడు కేటీఆర్‌పై తప్పుడు కథనాలు ప్రసారం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కథనాలు, థంబ్‌నెయిల్స్ %దీ=ూ% కార్యకర్తలలో ఆగ్రహానికి కారణమయ్యాయని చెబుతున్నారు. అయితే %దీ=ూ% కార్యకర్తలు మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసి, కార్యాలయ అద్దాలు, పలు కార్లను ధ్వంసం చేశారు. కొందరు కార్యకర్తలు ఆఫీసు లోపలికి కూడా ప్రవేశించి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దాడి సమయంలో నటుడు సుహాస్ తన చిత్రం 'ఉప్పు కప్పురంబు' ప్రమోషన్ కోసం మహా న్యూస్‌కి ఇంటర్వ్యూ ఇవ్వడానికి వచ్చారు. దాడి కారణంగా ఆయన ఆందోళనకు గురై, వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయారు. %దీ=ూ% విద్యార్థి విభాగం నాయకులు శాంతియుతంగా నిరసన తెలపడానికి వచ్చినప్పటికీ, మహా న్యూస్ సిబ్బంది దాడి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తమైందని, దీంతో %దీ=ూం% నాయకులు తిరిగి దాడి చేశారని కొన్ని పోస్టులు పేర్కొన్నాయి. ఈ ఘటనలో కొందరు %దీ=ూం% నాయకులు గాయపడినట్లు తెలుస్తోంది.అయితే ఈ దాడిని పలువురు తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ, ఇతర వ్యక్తులు ఈ దాడిని ప్రజాస్వామ్య విరుద్ధంగా పేర్కొన్నారు. మీడియాపై అభ్యంతరాలు ఉంటే, చట్టపరమైన మార్గాల ద్వారా నిరసన తెలపాలని, దాడులు సమంజసం కాదని సూచించారు. మీడియా గొంతును నొక్కే ఇలాంటి ప్రయత్నాలను సహించరాదని పేర్కొన్నారు. అంతేకాకుండా దాడికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు సోషల్ మీడియా ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం లేదా పోలీసు శాఖ నుండి ఈ దాడి గురించి అధికారిక ప్రకటన లేదా చర్యలకు సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. అయితే, ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందని పవన్ కళ్యాణ్ తెలిపారు.ఏపీ సీఎం చంద్రబాబు ఈ ఘటనపై సోషల్ మీడియా ప్లాట్ ఫాం ట్విట్టర్లో స్పందించారు. 'హైదరాబాద్ మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలి. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను.' అని చంద్రబాబు అన్నారు.ఇక, మంత్రి నారా లోకేష్ కూడా మహాన్యూస్ పై దాడిని ఖండించారు. 'తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తున్నాను. హైదరాబాద్ లోని ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్నాను.' అని లోకేష్ అన్నారు.

# ఇంటి నెంబరు కోసం రూ.5 వేలు లంచం..
# ఏసీబీ వలలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్

ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం తీసుకునే అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పురపాలక సంఘంలో లంచం తీసుకుంటున్న ఇద్దరు ఉద్యోగులను ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కొత్తగా నిర్మించిన ఇంటికి నంబర్ కేటాయించేందుకు ఓ పౌరుడి నుంచి రూ. 5,000 లంచం స్వీకరిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

**వివరాల్లోకి వెళితే..**

సుల్తానాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి తాను కొత్తగా నిర్మించుకున్న ఇంటికి నంబర్ కేటాయించాలని కోరుతూ స్థానిక పురపాలక కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కార్యాలయంలోని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అనపర్తి వినోద్ కుమార్, బిల్ కలెక్టర్ నాంపల్లి విజయ్ కుమార్ రూ. 5,000 లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని ఆ వ్యక్తి నేరుగా తెలంగాణ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.

బాధితుడి ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. ముందుగా అనుకున్న ప్రకారం, ఫిర్యాదుదారుడు శుక్రవారం నాడు కార్యాలయంలో వినోద్ కుమార్, విజయ్ కుమార్‌లకు రూ. 5,000 ఇస్తుండగా.. అక్కడే మాటువేసిన ఏసీబీ బృందం వారిని అదుపులోకి తీసుకుంది. లంచం డబ్బును స్వాధీనం చేసుకుని, ఇద్దరు ఉద్యోగులను అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

**లంచం అడిగితే ఫిర్యాదు చేయండి: ఏసీబీ**

ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా సేవలు అందించడానికి లంచం అడిగితే ఏమాత్రం భయపడకుండా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేయాలని సూచించారు. అంతేకాకుండా వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా గానీ, ఫేస్‌బుక్ (Telangana ACB%), ఎక్స్ (TelanganaACB) వంటి సామాజిక మాధ్యమాల ద్వారా గానీ, అధికారిక వెబ్‌సైట్ ద్వారా గానీ సంప్రదించవచ్చని తెలిపారు. లంచంపై ఫిర్యాదు చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని అధికారులు భరోసా ఇచ్చారు.

## పాకిస్థాన్ లో ఆత్మాహుతి దాడి... 16 మంది సైనికుల మృతి

- మొదటి పేజీ తరువాయి

ఈ సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. పేలుడు తీవ్రతకు సమీపంలోని రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోయాయని, ఫలితంగా ఆరుగురు చిన్నారులు గాయపడ్డారని జిల్లాలోని ఒక పోలీస్ అధికారి వెల్లడించారు. మొదట మృతుల సంఖ్య 13గా ఉన్నప్పటికీ, ఆ తర్వాత 16కి పెరిగినట్టు అధికారులు ధ్రువీకరించారు.ఈ ఆత్మాహుతి దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్టు పాకిస్థానీ తాలిబన్‌కు చెందిన హఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ప్రకటించుకుంది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారం చేపట్టినప్పటి నుంచి పాక్ సరిహద్దు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు గణనీయంగా పెరిగాయి. తమ భూభాగం నుంచి ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని పాకిస్థాన్ పదేపదే ఆఫ్ఘనిస్థాన్‌పై ఆరోపణలు చేస్తోంది. అయితే, ఈ ఆరోపణలను

కాబూల్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఖండిస్తూ వస్తోంది.ఈ ఏడాది ప్రారంభం నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ గ్రూపులు జరిపిన దాడుల్లో సుమారు 290 మంది మరణించారని, వీరిలో అత్యధికులు భద్రతా సిబ్బందేనని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ గణాంకాలు చెబుతున్నాయి. తాజా ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతాపరమైన ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి.

# జర్నలిస్టులను చంపేస్తారా?
# అవసరమైతే కేటీఆర్ ఇంటికి వెళతా!

- మొదటి పేజీ తరువాయి

కార్యాలయం ఎదుట నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడటం దుర్మార్గమని అన్నారు. ఒకవేళ మహాన్యూస్ ఏదైనా తప్పు చేసి ఉంటే క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.ఇలాంటి దాడులను ప్రజలు హర్షిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఇరవై మందికి పైగా కర్రలు, రాళ్లతో దాడి చేస్తుంటే తమ సిబ్బంది ప్రాణాలకు తెగించి వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆయన తెలిపారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే వారి ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను చంపేస్తారా? సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? అని ఆయన ప్రశ్నించారు. ఈ దాడి మంచి చేస్తుందా, చెడు చేస్తుందా అని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని సూచించారు. కొందరు ఈ దాడికి మద్దతు పలుకుతున్నారని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వారిని ఎవరు కాపాడుతారని ఆయన ప్రశ్నించారు. ఈ దాడిపై మహాన్యూస్ తప్పకుండా పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.దాడి చేసింది బీఆర్ఎస్ కార్యకర్తలు, కేటీఆర్ అనుచరులని అర్థమవుతోందని వంశీ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ గురించి, తమ నాయకుడి గురించి ఎందుకు మాట్లాడుతున్నారని దాడి చేసిన వారు నినాదాలు చేశారని ఆయన తెలిపారు. నరికేస్తాం, చంపేస్తాం, పొడిచేస్తామని బెదిరించారని ఆయన వాపోయారు. కేసీఆర్ నాయకత్వంలోని పార్టీలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజాన్ని ఎటువైపు తీసుకువెళు తున్నారని ప్రశ్నించారు.మేము ఏదైనా తప్పు చేసి ఉంటే నిలదీయవచ్చని వంశీ అన్నారు. అవసరమైతే తాను కేటీఆర్ ఇంటికి వెళతానని లేదా కేటీఆర్ తన స్టూడియోకు రావొచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ దాడి ఘటనలో కొంతమందిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోందని, పోలీసు విచారణపై తనకు పూర్తి విశ్వాసం

ఉందని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేసీఆర్ మాట్లాడితే బాగుంటుందని ఓ జర్నలిస్టుగా తాను కోరుకోవడంలో తప్పేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ దాడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. మీడియాపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..
# శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!

- మొదటి పేజీ తరువాయి

నాంది పలుకుతుంది. ఇది మన దేశ మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు మొదటి అడుగు వంటిది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే భారత విద్యార్థుల ఆకాంక్షలకు మీ విజయం మరింత బలాన్నిస్తుంది" అని శుక్లాను ఉద్దేశించి ప్రధాని అన్నారు. ఈ ప్రయాణం వికసిత భారత్ లక్ష్యానికి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రధాని ప్రశంసలకు శుభాంశు శుక్లా వినమ్రంగా స్పందించారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, యావత్ భారతదేశం సాధించిన సమష్టి విజయమని అన్నారు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నాకు గర్వకారణంగా ఉంది. ఇక్కడి నుంచి మన దేశాన్ని మొదటిసారి చూసినప్పుడు, మ్యాప్‌లో చూసిన దానికంటే ఎంతో పెద్దదిగా, మహోన్నతంగా కనిపించింది. ఈ భూమి అంతా ఒకే ఇల్లు, మనమంతా ఒకే కుటుంబం అనే భావన కలుగుతోంది. ఇక్కడి నుంచి చూస్తే దేశాల మధ్య సరిహద్దులు, విభజన రేఖలు కనిపించవు, అంతా ఏకత్వమే కనిపిస్తుంది" అని తన అనుభూతిని పంచుకున్నారు.అమెరికాకు చెందిన యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వాయుసేనకు చెందిన శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి వెళ్లారు. ఆయనతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నీవ్‌స్కీ, హంగేరీకి చెందిన టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో లేడీ డాక్టర్ కు టోకరా... రూ.3 కోట్లు వసూలు!

- మొదటి పేజీ తరువాయి

గురైన ముంబైకి చెందిన 70 ఏళ్ల వైద్యురాలు ఏకంగా రూ.3 కోట్లు పోగొట్టుకున్నారు. నేరగాళ్లు ఆమెను 8 రోజుల పాటు డిజిటల్ మాధ్యమంలో నిర్బంధించి ఈ దారుణానికి పాల్పడ్డారు.

**అసలేం జరిగిందంటే...!**

ముంబైలో నివసిస్తున్న 70 ఏళ్ల వైద్యురాలికి మే 28న అమిత్ కుమార్ అనే వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తాను టెలికాం డిపార్ట్‌మెంట్ నుంచి మాట్లాడుతున్నానని పరిచయం చేసుకున్న ఆ వ్యక్తి, "మీ ఆధార్ కార్డు ఉపయోగించి గుర్తుతెలియని వ్యక్తులు కొత్త సిమ్ కార్డు తీసుకున్నారు. ఆ సిమ్ కార్డు వినియోగదారుడిపై ఇప్పటికే కేసు నమోదైంది" అని చెప్పి ఆమెలో ఆందోళన రేకెత్తించాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే, ముంబై సైబర్ క్రైమ్ విభాగం పేరుతో ఆమె వాట్సాప్ కు ఒక సందేశం వచ్చింది. కేసు విచారణకు వ్యక్తిగత వివరాలు పంపాలని కోరగా, భయపడిన ఆమె వారు అడిగిన వివరాలన్నీ పంపించారు.

**నకిలీ ఐపీఎస్ అధికారి రంగప్రవేశం**

కొన్ని రోజుల తర్వాత, అదే వాట్సాప్ నంబర్ నుంచి ఆమెకు మరో కాల్ వచ్చింది. ఈసారి ఫోన్ చేసిన వ్యక్తి, తాను ముంబై క్రైమ్ బ్రాంచ్‌లో పనిచేసే ఐపీఎస్ అధికారి సమర్థన్ పవార్‌ను అంటూ పరిచయం చేసుకున్నాడు. జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయల్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమె పేరు కూడా ఉందని నమ్మబలికాడు. గోయల్ ఇంట్లో సోదాలు చేస్తుండగా ఆమె పేరు మీద ఉన్న బ్యాంక్ అకౌంట్, డెబిట్ కార్డు దొరికాయని, ఈ కేసులో తీవ్రమైన శిక్ష పడుతుందని బెదిరించాడు. తన మాటలను ఆమె నమ్మేందుకు, కేసుకు సంబంధించినవంటూ కొన్ని నకిలీ పత్రాలను కూడా వాట్సాప్‌లో పంపించాడు.

**8 రోజుల డిజిటల్ నిర్బంధం**

ఈ పరిణామాలతో తీవ్ర భయాందోళనలకు గురైన బాధితురాలికి, పోలీసు దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి వీడియో కాల్ చేసి మాట్లాడాడు. మనీలాండరింగ్ కేసు తీవ్రమైనది కావడంతో ఆమెను 'డిజిటల్ అరెస్ట్' చేస్తున్నట్లు ప్రకటించాడు. 8 రోజుల పాటు ఎక్కడికీ వెళ్లకూడదని, ఎవరితోనూ మాట్లాడకూడదని, నిరంతరం తమ పర్యవేక్షణలో ఉండాలని ఆదేశించాడు. విచారణలో భాగంగా ఆమె బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బును తాము చెప్పే వేర్వేరు ఖాతాలకు బదిలీ చేయాలని, ఆ డబ్బును పరిశీలించాక తిరిగి పంపుతామని ఒత్తిడి చేశాడు.

కేసు నుంచి బయటపడాలనే ఆందోళనలో ఉన్న ఆ వైద్యురాలు, వారు చెప్పినట్టే విడతలవారీగా దాదాపు రూ.3 కోట్లను వారి ఖాతాలకు బదిలీ చేసింది. 8 రోజుల తర్వాత, కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నామని చెప్పి నేరగాళ్లు ఆమెతో సంబంధాలు తెంచుకున్నారు. జరిగిన విషయాన్ని బంధువులకు చెప్పడంతో, ఇది సైబర్ మోసమని వారు అనుమానించారు. వెంటనే బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు కాజేసిన సొమ్ములో నుంచి రూ.82 లక్షలను ఇప్పటికే క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఈ ముఠా వెనుక ఉన్న సూత్రధారుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తప్పిన ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి

సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనలో కారు స్వల్పంగా దెబ్బతింది. కారు ప్రమాదానికి గురికావడంతో ఆయన మరో వాహనంలో తన నివాసానికి చేరుకున్నారు.ఆయన కొద్ది రోజుల క్రితమే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గాన్ని విస్తరించిన క్రమంలో ముగ్గురికి అవకాశం లభించగా, వారిలో అడ్లూరి లక్ష్మణ్ ఒకరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అడ్లూరి లక్ష్మణ్ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందారు.

# మహిళలకు ఉచిత బస్సు ఆగస్ట్ 15 నుంచే అమలు

- మొదటి పేజీ తరువాయి

పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**అదనంగా 2,536 బస్సులు అవసరం**

కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని సీఎంకు అధికారులు వివరించారు.

**ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా**

రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు**

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే**

మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

## నిజాలు బయటపడుతుంటే ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది...
## మహా న్యూస్ కు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై వార్తలు ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై దాడికి పాల్పడడాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. వాస్తవాలను వెలికితీస్తున్న మీడియా సంస్థపై భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికమని ఆమె అన్నారు. "తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ పై వాస్తవాలను ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై, బీఆర్ఎస్ గూండాల దాడిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఛానెల్ లో పనిచేసే సిబ్బందిపై, ముఖ్యంగా మహిళా జర్నలిస్టుల మీద దాడి హేయమైన చర్య. ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తాయి. నా ఫోన్ ట్యాప్ చేశారు. ట్యాప్ చేసిన ఆడియోనే వైవీ సుబ్బారెడ్డి గారు నాకు వినిపించారు. ఉన్నమాట అంటే ఉలుకెక్కువ అన్నట్లు... ఫోన్ ట్యాపింగ్ విషయంలో మీ దొంగ చెవులను పసిగడుతుంటే దాడులకు దిగుతారా? వాస్తవాలు చెప్పే వాళ్లను చంపాలని చూస్తారా? అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎవరి ఫోన్లనైనా ట్యాప్ చేయవచ్చా? అడిగినోళ్లకు సైతం ట్యాప్ చేసిన కాల్ రికార్డ్స్ పంపవచ్చా? దొంగతనంగా ఫోన్లు ట్యాప్ చేసి నీచానికి ఒడిగడతారా? తీగ లాగుతుంటే డొంక కదులుతుంది అన్నట్లు సిట్ విచారణలో నిజాలన్నీ బయట పడుతుంటే, ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది. తక్షణమే మహా న్యూస్ యాజమాన్యానికి బీఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## ఆన్ లైన్ మోసాలు పెరిగాయి...
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మొదటి పేజీ తరువాయి

పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతి వీధి, ప్రతి గ్రామాన్ని సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావడమే మా లక్ష్యం. టెక్నాలజీ వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుండటం అభినందనీయం" అని ఆమె అన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి ఏర్పాటుతో రాష్ట్రవ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

**ప్రార్థనా మందిరాలకు 'సురక్షా' కవచం**

ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని ఆలయాలు, చర్చిలు, మసీదుల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన 28 'సురక్షా డివైస్ కిట్ల'ను మంత్రి పంపిణీ చేశారు. ఈ పరికరాల ద్వారా ప్రార్థనా మందిరాల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, "ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజం సాధ్యం. 'సురక్షా 360' కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి, ప్రతి పౌరుడికి భద్రతాభావం కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం



**గంగవరం, పెన్ పవర్ ,జూన్ 28:** గంగవరం మండల తహసీల్దార్ కార్యాలయంలో పని చేసి, బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లనున్న డిప్యూటీ తహసీల్దార్ కె. సుధాకర్ రావు, కమ్యూనిటీ సర్వేయర్ గిరిబాబు ను శనివారం తాసిల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆఫీసు సిబ్బంది, సర్వేయర్లు వీఆర్వోలు పాల్గొని బదిలీ అయిన అధికారుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి సన్మానం చేసి, వారు భవిష్యత్ లో మంచి సేవలు అందించి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు


# ఏజెన్సీలో గుప్త నిధుల కోసం

# క్షుద్ర పూజలు




### అంతరాళంలో బలిదానాల దాహం..

- లక్ష్మీపురం గ్రామంలో గుప్తనిధుల కోసం క్షుద్ర పూజలు..
- బలిదానాల దాహంతో మాంత్రికుల ఆగడాలు
- క్షుద్ర పూజల వెనుక ఎవరు? సూత్రధారులపై సందేహాలు..
- గుప్తనిధుల ఆశలో గిరిజన గ్రామాల్లో కలకలం...
- రహస్య పూజలు • ప్రజల్లో భయాందోళన...

**దేవీపట్నం, పెన్ పవర్, జూన్28:** గుప్తనిధుల ఆశలో దేవీపట్నం మండలంలోని వి.రామన్నపాలెం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో కొంతమంది గ్రామాల్లో క్షుద్ర పూజలు మళ్లీ పెరగడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. భూముల్లో నిధులు దాగి ఉన్నాయన్న నమ్మకంతో కొంతమంది వ్యక్తులు మాంత్రికుల సహాయంతో రహస్యంగా పూజలు నిర్వహిస్తున్నారు. పలు సందర్భాల్లో పశుబలులు ఇచ్చిన సంఘటనలు కనిపించాయి. మంత్రశాస్త్ర నిపుణుల చుట్టూ బలిచర్యల మౌన గాథలు వినిపిస్తున్నాయి. ఈ పూజలు ఏకాకిగా నిర్వహించబడడంలేదు. వీటి వెనుక కొందరు ప్రాబల్యంగల వ్యక్తుల మద్దతు ఉన్నట్టు సమాచారం. భూమి యజమానులకు తెలియకుండానే పలు ప్రదేశాల్లో రాత్రివేళల్లో పూజలు జరగడం, కొన్ని చోట్ల తలకిందులుగా చెట్లు కట్టడం, జాడలు లేని దారుల్లో మట్టికుంళ్లు త్రవ్వడం జరుగుతోంది. ఈ కార్యక్రమాల వెనుక ఉన్న సూత్రధారులు పై అధికారుల దృష్టి వెళ్ళడం అవసరమై ఉంది. గ్రామస్తులు భయాందోళనకు గురవుతూ అధికారుల దృష్టికి ఈ ఘటనలను తీసుకెళ్లినట్టు సమాచారం. అయితే ఇప్పటివరకు సంబంధిత శాఖల నుండి కచ్చితమైన చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే విధంగా కొనసాగితే, గ్రామాల్లో భద్రతా పరిస్థితులు క్షీణించే అవకాశం ఉందని వాస్తవవాదులు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనల వెనుక ఉన్న మాంత్రికులు, గుప్తనిధుల దొంగల ఆశతో బలిచర్యలు చేపడుతున్న ముఠాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి, బాధ్యులను శిక్షించాల్సిన అవసరం ఏర్పడింది. ప్రజలు కూడా అపోహలు, మూఢనమ్మకాలు, భయభ్రాంతులకు గురికాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. ఎవరు ఈ శద్రచర్యలకు ప్రోత్సాహకులు? ఎవరు అసలైన సూత్రధారులు? ఈ ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో కలవరం సృష్టిస్తున్నాయి.

## మరిడమ్మ సన్నిధిలో జిల్లా జడ్జి పూజలు

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 28:** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారిని రాజమహేంద్రవరం తొమ్మిదవ అదనపు జిల్లా సెషన్స్ కం ఫ్యామిలీ కోర్టు జడ్జి ఎం. మాధురి కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి




విచ్చేసిన జడ్జికి దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, నాగదేవర వెంకట శాస్త్రి, తదితరులు ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాన్ని వారికి అందజేశారు.

## ఉపాధ్యాయులకు ఘన సత్కారం

### కోటిపల్లి పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు



**కె గంగవరం పెన్ పవర్ జూన్ 28:** ఆదర్శ ప్రాథమిక పాఠశాల, కోటిపల్లిలో శనివారం రోజు సంతకం అయిన ఓ మధుర ఘట్టం. పాఠశాల నుండి ట్రాన్స్ఫర్ అయిన పిల్లి లోవ లక్ష్మి , శ్రీ ఆతం కిషోర్ కుమార్ కి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తరఫున ఆత్మీయంగా వీడ్కోలు పలుకుతూ ఘనంగా సత్కరించారు. వీరిద్దరు కూడా పాఠశాలలో వారి సేవల ద్వారా విద్యార్థులలో మంచి పాఠశాల వాతావరణాన్ని కలిగించడంలో ముఖ్య పాత్ర పోషించారని సిబ్బంది కొనియాడారు. ఈ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించగా, వారు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, కొత్త బాధ్యతలకై ఆశీర్వాదాలను కోరారు. ఈ కార్యక్రమం పాఠశాల విద్యా సంస్కృతి, గురువుల గౌరవానికి నిదర్శనంగా నిలిచింది.

# అంతర్జిల్లా దొంగల ముఠా గుట్టు రట్టు

### • రూ.65 లక్షల చోరీ సొత్తు స్వాధీనం • ముగ్గురు వ్యక్తులు అరెస్టు







**కాకినాడ పెన్ పవర్ ప్రతినిధి,జూన్ 28:** కాకినాడ జిల్లా పోలీసులు అంతర్జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసి సుమారు రూ.65 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో విశేష విజయం సాధించారు. ఈ ముఠా సభ్యులు ఐదు జిల్లాలలో 19 చోరీ కేసులకు సంబంధించి నిందితులుగా ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఎంజెవి భాస్కర్ రావు పర్యవేక్షణలో, కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ బృందాలు పలు రోజులుగా జరుగుతున్న రాత్రి ఇంటి చోరీలపై నిఘా పెట్టి, నింది తులను గూఢచర్యంతో గుర్తించాయి. కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.ఎస్. చైతన్య కృష్ణ సారథ్యంలో గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్, కరప ఎస్సై టి.సునీతా ,క్రైమ్ డిటెక్షన్ టీమ్ కలిసి తాళ్ళరేవు మండలం జి. వేమవరం లో నిందితులను జూన్ 27న అరెస్టు చేశారు. నిందితుల వివరాలు: 1 బొగడ శ్రీను ఏ బట్టి శ్రీను (42), తండ్రి నాగేశ్వరరావు, మాధవరాయుడుపాలెం, కడియం మండలం, ప్రస్తుతం జి. వేమవరం,తాళ్ళరేవు మండలం. 2.పాశి శేఖర్ (23), తండ్రి రమణ, కుతుకు లూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా. 3.పొతంశెట్టి సూర్య భాస్కర రెడ్డి (24),తండ్రి గోపాలకృష్ణారెడ్డి, కుతుకులూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా. వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు: 582 గ్రాములు బంగారు ఆభరణాలు,12.5 కిలోల వెండి వస్తువులు, మొత్తం విలువ సుమారు రూ.65 లక్షలు. ఈ అరెస్టు , చోరీ సొత్తు రికవరీలో ముఖ్యపాత్ర వహించిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, అదనపు ఎస్పీ ఎంజెవి భాస్కర్ రావు ప్రత్యేకంగా అభి నందించారు. నేర వివరాలు: కరప పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ :99/2025, సెక్షన్: 331(4), 305(ఎ) బి ఎన్ ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి నట్లు ఎస్పీ మీడియాకు తెలిపారు. కాకినాడ జిల్లా పోలీసులు మిగతా కేసుల విచారణను వేగవంతం చేయడం జరుగుతుందని, ఇలా చోరీలకు పాల్పడే దొంగల ముఠాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.



## ప్రజలు అప్రమత్తత పాటించాలి

### మలేరియా లార్వా సర్వే ప్రారంభం... పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ భావన

**గంగవరం, పెన్ పవర్, జూన్ 28:** గంగవరం మండలంలోని చీడిపాలెం, గంగవరం, పి.పి. పాలెం, పంద్రప్రోలు గ్రామాల్లో మలేరియా నివారణ చర్యలలో భాగంగా శనివారం విస్తృత లార్వా సర్వే గంగవరం పీహెచ్సీ వైద్యాధికారిని డాక్టర్ భావన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సర్వేలో ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు, మలేరియా హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, వైద్య అధికారులు సమిష్టిగా పాల్గొన్నారు. సర్వే సందర్భంగా చెట్ల తొర్రలు, విరిగిన చెట్ల కన్నాలు, నీరు నిలిచే ఇతర ప్రాంతాల్లో లార్వా పెరుగుదలకు అనువైన పరిస్థితులు ఉన్నాయని గుర్తించారు. ఇప్పటికే మండలంలో 10 మలేరియా కేసులు నమోదు కావడంతో, మలేరియా నియంత్రణకు లార్వా నిర్మూలన కార్యక్రమాలు, మాస్ అవగాహన శిబిరాలు వేగంగా చేపడుతున్నామని డాక్టర్ భావన తెలిపారు. సర్వేలో భాగంగా చీడిపాలెం, గంగవరం గ్రామాల్లో 150 మందికి ఆర్ డి కిట్ల ద్వారా పరీక్షలు చేశారు. మలేరియా వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ దోమల తెరలు తప్పనిసరిగా వాడాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే స్కూల్స్ స్క్రీనింగ్ కూడా కొనసాగుతుందన్నారు. ప్రజలు పూర్తి అప్రమత్తత పాటించి, ఆరోగ్య శాఖకు సహకరించాలని ఆమె కోరారు . అవసరమైతే స్థానిక ఆశా వర్కర్లను, వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మేరీ, ఏఎన్ఎం నుకరత్నం ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా అధికారులు మాదక ద్రవ్యాలు, రోడ్ సేఫ్టీపై కట్టుదిట్టు చర్యలకు పూనిక

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 28:**
జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం నిరోధానికి, రోడ్ సేఫ్టీ పటిష్టం చేయడానికి సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ సంయుక్త అధ్యక్షతన నిర్వహించిన సమావేశాల్లో రోడ్ సేఫ్టీ, ఎన్ కార్డ్, నవోదయం, డ్రగ్స్ నిర్మూలన అంశాలపై సమీక్ష జరిగింది.రోడ్ సేఫ్టీపై కీలక నిర్ణయాలు డిటీసీ కె. శ్రీధర్ వివరించిన ప్రకారం ఈ ఏడాది మే వరకు జిల్లాలో 368 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని 163 మంది ప్రాణాలు కోల్పోయా రు,408 మంది గాయపడ్డారు. వీటిలో 145 జాతీయ రహదార్లపై, 67 రాష్ట్ర రహదార్లపై సంభవించా యి.రోడ్డు ప్రమాద బాధితులకు లక్షా 80



వేల రూపాయల వరకూ ఉచిత చికిత్స అందించే రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ కాష్‌లెస్ ట్రీట్‌మెంట్ స్కీమ్ ను సమర్ధ వంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. కాకినాడ నగరంలోని ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కరెంట్ స్తంబాల మార్పు, చెట్ల తొలగింపు, వన్ వే బోర్డుల ఏర్పాటు, ట్రాఫిక్ కోన్ల కొనుగోలు వంటి అంశాలపై కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రోడ్ ప్రమాదాల్లో మానవతా దృక్పథంతో సహాయం చేసే వారికి గుడ్ సమారి టన్ ప్రోత్సాహకాలు అందించాలని కలెక్టర్ చెప్పారు.డ్రగ్స్ నిర్మూలనకు ఈగిల్ క్లబ్‌ల విస్తరణజిల్లా ఎస్పీ బిందుమాధవ్ ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు 22 గంజాయి కేసులు నమోదు కాగా 85 మంది అరెస్ట్ అయ్యారు. 1444 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాల సమాచారం ఇవ్వడానికి 1972, 14405 టోల్ ఫ్రీ నంబర్లు, 9494933233 వాట్సాప్ నంబర్ ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.డ్రగ్స్ నిర్మూలనకు జూలై 15 లోగా జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఈగిల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు 217 ఈగిల్ క్లబ్‌లు, 420 అవగాహన కార్యక్రమాలు జరిపి 30,000 మంది విద్యార్థుల వద్ద చైతన్యం కల్పించామని తెలిపారు.నవోదయం 2.0, నాటు సారా నిర్మూలన 560 అవగాహన కార్యక్రమాలు, కళాజాతలు నిర్వహించామని, బెల్లం విక్రయించిన 13 మంది వ్యాపారులపై బైండోవర్ కేసులు పెట్టామని ఎక్సైజ్ కమీషనర్ కె. జయమౌనిక వివరించారు. సమావేశంలో డ్రగ్స్, నాటు సారాల దుష్ప్రభావాలపై ప్రచురించిన పోస్టర్లను కలెక్టర్,ఎస్పీ ఆవిష్క రించారు. పోలీసు, రవాణా, ఆర్ అండ్ బి,ఎక్సైజ్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా పరిశ్రమల ప్రోత్సాహానికి కలెక్టర్ చర్యలు

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 28:**
జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వేగవంతమైన అనుమతులు మంజూరు చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ)





సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సింగిల్ డెస్క్ విధానం కింద గడచిన మూడు నెలల్లో 556 పరిశ్రమల దరఖాస్తులు అందగా, వాటిలో 492 పరిశ్రమలకు అనుమతులు మంజూరయ్యాయి అని తెలిపారు. మిగిలిన 64 దరఖాస్తులు వివిధ శాఖల పరిశీలనలో ఉండగా, వాటి పరిష్కారానికి నిర్థిష్ట గడువు పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి రూ. 40 లక్షల విలువైన రాయితీలు 14 యూనిట్లకు మంజూరైనట్టు ఆయన వివరించారు. వీటిలో పెట్టుబడి రాయితీ, పావల వడ్డీ, విద్యుత్ రాయితీ లాంటి లబ్ధులు ఉన్నాయి.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ప్రతి శాఖ లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించి జూలై నెల మొదటి వారంలోగా సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ. రమణా రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ నారాయణమూర్తి, రవాణా అధికారి జివి. శివరెడ్డి, ఎల్.డి.ఎం. సి.హెచ్.ఎస్.వి. ప్రసాద్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, అగ్ని మాపక, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ లో పేకాట శిబిరంపై పోలీసుల దాడి

### ఆరుగురు వ్యక్తులు అరెస్ట్

**సీతానగరం, పెన్ పవర్, జూన్ 28:**
సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం గ్రామ శివారులో విద్యుత్ సబ్ స్టేషన్ లో శుక్రవారం రాత్రి పేకాట నిర్వహణ శిబిరంపై పోలీసులు దాడి చేశారు, ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి నగదు 3500 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పేకాట నిర్వహించడంలో సబ్ స్టేషన్ నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై డి. రామ్ కూమార్ తెలిపారు, మండలంలో పేకాట గుండాట జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు చేపడితే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.



# మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 28:**
సుమారు 40 లక్షల రూపాయలతో నిర్మించే మంచినీటి ట్యాంక్ పనులకు స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శనివారం శంకుస్థాపన చేశారు. తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు గ్రామంలో ఈ పనులు ప్రారంభించారు. గ్రామానికి చెందిన పాయల సుధాకర్ ఈ నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ స్వాగత ఉపన్యాసం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెంటపాడు మండలంలో ఎనిమిది గ్రామాల్లో, తాడేపల్లిగూడెం మండలంలో రెండు గ్రామాల్లో అందులో బంగారు గూడెం, కొండ్రుప్రోలు గ్రామాలు ఉన్నాయని ఎమ్మెల్యే వివరించారు. జల జీవన్ మిషన్ ద్వారా ఈ నిర్మాణాలు చేస్తున్నామని ఇందులో 50శాతం కేంద్ర ప్రభుత్వం వాటా కాగా మరో 50శాతం రాష్ట్రప్రభుత్వం వాటాగా ఖర్చు పెడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి వేయి రూపాయలు పెంచామని తెలిపారు. గత ప్రభుత్వం చర్యల వల్ల కూటమి ప్రభుత్వానికి 36 వేల కోట్లు భారం పడిందని వివరించారు. తల్లికి వందనం కింద ప్రతి తల్లులు ఖాతాలో నిధులు జమ చేసామని సుమారు 8700 కోట్ల రూపాయలు ఆయా తల్లులు ఖాతాలో ఉన్నాయని చెప్పారు. రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిమిత్తం 60 కోట్లు ఇచ్చామని చెప్పారు. తాడేపల్లిగూడెంలో ఎయిర్పోర్ట్ మంజూరు అయిందని అయితే అది ఎప్పటికి పూర్తవుతుందో చెప్పాలని మాజీ మంత్రి కొట్టు కోరడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఏనాడు తన



వద్దకు లంచం తీసుకురమ్మని ఎవరిని కోరలేదని ఎమ్మెల్యే బొలిశెట్టి స్పష్టం చేశారు. ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన కొట్టు సత్యనారాయణ ఏనాడైనా రైల్వే జీఎం వద్దకు వెళ్లారా అని ప్రశ్నించారు. వివిధ రైల్వే ప్రాజెక్టుల నిమిత్తం 250 కోట్లు రైల్వే శాఖ మంజూరు చేసిందని అంతేకాకుండా తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి 300 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే చెప్పారు. దండగర్ర, ఆరుగొలను గ్రామాల్లో గ్రావెల్ తవ్వకుని మున్సిపాలిటీలో బిల్లులు చేయించుకున్న చరిత్ర మాజీ మంత్రి కొట్టు దేనిని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సమాఖ్య చైర్మన్ వలవల బాబ్జి, బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేసిన పనులను విమర్శించారు.
ఈ కార్యక్రమంలో స్థలదాత పాయల సుధాకర్ ను ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల కోసం సముద్ర ప్రాణరక్షణపై అవగాహన

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 28:**
ఇండియన్ కోస్ట్ గార్డ్ మరియు ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ సంయుక్తంగా మత్స్యకారుల కోసం సముద్రంలో ప్రాణ రక్షణపై అవగాహన కల్పించే కమ్యూనిటీ ఇంటరాక్షన్ ప్రోగ్రాం ను కాకినాడ జగన్నాథపురంలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ కార్యాలయంలో నిర్వహించారు.కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రాణ రక్షణ సాధనాల వినియోగం, అగ్నిమాపక పరికరాల వినియోగం పై అవగాహన కల్పించడం. ఉచిత కంటి పరీక్షలు కూడా ఈ సంద ర్భంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ సముద్రంలో వేటకు వెళ్ళే మత్స్యకారులు తప్పనిసరిగా ప్రాణ రక్షణ సాధనాలు తీసుకెళ్లాలని, పిఎంఎంఎస్ వై ద్వారా అందే బోట్లను, ఉచిత ట్రాన్స్ పాండర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ట్రాన్స్ పాండర్ల ద్వారా బోటు సముద్రంలో ఉన్న ప్రదేశం తెలుసుకోవచ్చుని, ప్రమాద సమయంలో సమాచారం చేరవేయడానికి వీలవుతుందని తెలిపారు.డా. ఎస్. అంజలి, ప్రిన్సిపల్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ మాట్లాడుతూ సముద్రంలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా మత్స్యకారులు నూతన సాంకేతిక తను స్వీకరించి, బాధ్యతాయుత వేట చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందించే బోటు ఇన్సూరెన్స్ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.కమాండెంట్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ కోస్ట్ గార్డ్ మత్స్యకారుల సేవలో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, విపత్తు సమయంలో 1554 టోల్ ఫ్రీ నెంబర్ ను వినియోగించాలని కోరారు.



కమాండెంట్ రోహిత్ బి. శెట్టి ప్రాణ రక్షణ సాధనాల వినియోగం, ఫైర్ ఫైటింగ్ పరికరాల ఉపయోగాలపై వివరించారు. జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు బలసాడి రంగారావు మాట్లాడుతూ ట్రాన్స్ పాండర్లు, డాట్లు(డాట్స్) వల్ల మత్స్యకారులకు కలిగే లాభాలను వివరించారు. సముద్రంలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలు నివారించడానికి ఫైర్ ఫైటింగ్ పరికరాలు అవసరమని అన్నారు. వై.డి. రామారావు, చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మాట్లాడుతూ డెవలప్డ్ దేశాల తరహాలో మన మత్స్యకారులు కూడా అన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రాణ నష్టం నివారించాలన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు మాట్లాడుతూ విపత్తు సమయంలో కోస్ట్ గార్డ్ తో సమన్వయం చేసి మత్స్యకారులకు సేవలు అందిస్తామన్నారు.మెరైన్ ఫిషింగ్ బ్యాన్ వల్ల మత్స్య సంపద వృద్ధి చెందుతుందని, సీ వీడు పెంపకం ద్వారా మహిళలకు అదనపు ఆదాయం కల్పించేలా చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సూర్య ఐ-కేర్ సీఈఓ రామ్ ప్రకాష్ నేతృత్వంలో 200 మంది మత్స్యకారులకు ఉచిత కంటి పరీక్షలు, మందులు పంపిణీ చేశారు. ఆయన మత్స్య కారులు కంటి ఆరోగ్యానికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోస్ట్ గార్డ్, మత్స్యశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

### ఈ నెల 30నరంపచోడవరంలో

# మినీ జాబ్ మేళా

### జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిణి డాక్టర్ రోహిణి

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ జూన్ 28:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ , జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో రంపచోడవరం లోని వై టి సి కేంద్రంలో ఈనెల 30వ తేదీన (సోమవారం) మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి.రోహిణి తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు జరగనున్న ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ, దేవి సీ ఫుడ్, 104 హెూమ్ కేర్ వంటి 10 కంపెనీలు పాల్గొననున్నాయి. జిల్లాలోని 18 నుండి 35 ఏళ్ల మధ్య వయసు గల పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ లేదా ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు పాన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యాసర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను తీసుకురావాల్సిందిగా కోరారు . ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,000 నుండి రూ.16,000 వరకు జీతం చెల్లించబడుతుంది. మరిన్ని వివరాల కోసం 6304634447, 6281618037 నంబర్లకు సంప్రదించవచ్చని డా. రోహిణి తెలిపారు.

### నరేంద్ర మోడీ అభివృద్ధిని

# ఇంటింటా చెప్పాలి

### బిజెపి పట్టణ సమావేశంలో వక్తలు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 27:**
కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పదకొండేళ్ల సుపరిపాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తెలియజెప్పాలని బిజెపి నాయకులు పిలుపు నిచ్చారు. పట్టణ బిజెపి కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశానికి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదపోలు వీర రాఘవులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ



పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని చెందిందన్నారు. వికసిత్ భారత్ కరపత్రాలను ప్రతి ఇంటికి పంచి అభివృద్ధి ని వివరించాలని కోరారు. ఓ బిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయినం బాలకృష్ణ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా దేశం అభివృద్ధిని సాధించి%శీ%దని తెలిపారు. బిజెపి కార్యకర్తలు తమ ఆవాసాల్లో కరపత్రాలను పంచాలని సూచించారు. పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఎమర్జెన్సీ బ్లాక్ డే కార్యక్రమం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించ నున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించి సమయం, వేదిక వివరాలను తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ,మాదాసు సత్యవాణి, ప్రధాన కార్యదర్శులు చిట్యాల రాంబాబు, గరగా ప్రసాద్, కార్యదర్శులు తుమరాడ చిన్నా,కసిరెడ్డి నాగదుర్గ,అయినపర్తి శ్రీనివాస్, ఎస్వీ రంగారావు,కోశాధికారి యార్నాల సూరిబాబు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి,యువ మోర్చా జిల్లా కార్యదర్శి పత్స గోపాలకృష్ణ, గోకా మహాలక్ష్మి,పంజా బసవన్న, కంచెర్ల రాజా, నీలం రమణ, తదితరులు పాల్గొన్నారు. మోడీ సుపరిపాలన కు సంబంధించిన కరపత్రాలను బిజెపి వార్డు ఇంచార్జీలకు అందజేశారు.

# రంపచోడవరంలో ఈనెల 30న జాబ్ మేళా..

### నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ..

### నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి రోహిణి..



**దేవీపట్నం,పెన్ పవర్,జూన్28:**
ఉద్యోగ అవకాశాలను అందించేందుకు రంపచోడవరం యూత్ శిక్షణా కేంద్రంలో ఈనెల 30న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి రోహిణి తెలిపారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ,ఉదయం 10 గంటలకు మేళా ప్రారంభమవుతుందని వెల్లడించారు.టెన్త్, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన యువత ఈ మేళాకు అర్హులు అని తెలిపారు. ఉద్యోగార్థులకు నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు జీతం లభించే అవకాశముందని చెప్పారు.దాదాపు పది ప్రముఖ కంపెనీల ప్రతినిధులు మేళాలో పాల్గొనబోతున్నారని వివరించారు.ఉద్యోగం పొందాలనుకునే అభ్యర్థులు వారి విద్యార్హతలతో పాటు ఆధార్,బయో డేటా,పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు,అవసరమైన ఇతర ధ్రువపత్రాలతో హాజరు కావాలని ఆమె సూచించారు. ఏజెన్సీలోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# రాజోలు ఎంపీపి మృతి పార్టీకి తీరని లోటు

**అమలాపురం/ తాటిపాక రన్ పవర్ జూన్ 28.,**
సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, రాజోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కేతా శ్రీనివాస్ స్వర్గస్తులవ్వడం రాజోలు నియోజకవర్గం నియోజవర్గానికే కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికి తీరనిలోటని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పి. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు అన్నారు.ఈ సందర్భంగా తాటిపాక లోని కేతా శ్రీనివాస స్వగృహం నందు పార్థవ దేహానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో కలిసి ఘనంగా నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబానికి తెలియజేశారు.



# ఐదు వారాల జగన్మోహిని కేశవ స్వామికి విరాళం







**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 28**

ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం లో వేయించియున్న 11వ శతాబ్దము నాటి అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేసు స్వామి ఆలయం ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండి నేరాలు భక్తులు తలలో వచ్చే స్వామివారిని దర్శించుకుంటారు. శనివారం వేకువ జామున స్వామి వారి మేలుకొలుపు సేవ, అలంకరణ ఉత్సవం, విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం స్వామివారికి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయంలో జరిగే నిత్య అన్నదాన పథకానికి విరాళాలు సమర్పించారు. రామచంద్రపురం పట్టణానికి చెందిన నెల్లూరు మోహన్ దుర్గాప్రసాద్ ఉమా వెంకట గాయత్రీ దేవి దంపతులు 10,116 రూ, విశాఖపట్నం కి చెందిన జానకి, వారి కుమార్తెలు హేమాంగి,శివాంగి 5,116 రూ, విరాళంగా అందించారు. వీరిని ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. వెంకటరమణమూర్తి, స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

# పార్టీ ఐక్యతకు నాయకులు కార్యకర్తలు పనిచేయాలి

## ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస



**టి.నరసాపురం, పెన్ పవర్, జూన్28:**

తెలుగుదేశం పార్టీ పటిష్టతకు నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పని చేయాలని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. ఇటీవల ఎంపికైన తెదేపా గ్రామ కమిటీల పరిశీలన మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన రావు ఆపార్టీ నియోజకవర్గ, మండల పరిశీలకులు ఎ.వెంకటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు సమక్షంలో టి.నరసాపురంలోని ఎస్ ఎస్ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభం కాగానే పార్టీలో రెండు వర్గాల మధ్య కొద్ది సేపు రసాభాసగా కొనసాగింది. అనంతరం మండలంలో 15పంచాయతీలకు 12 పంచాయతీల గ్రామ కమిటీల పరిశీలన పూర్తి అయ్యింది అని మిగిలిన కేతవరం , బంధంచర్ల, బండివారిగూడెం గ్రామ కమిటీల ఎంపిక పూర్తయిన అనంతరం మండల అధ్యక్ష ఎంపిక నిర్వహించబడుతుందని బొరగం శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శు లు శీలం. వెంకటేశ్వరరావు, జయవరపు. శ్రీరామమూర్తి, కొండపల్లి రవి, మండల అధ్యక్షులు నాయుడు రామక్రిష్ణ గౌడ్, బొంతు సత్యనారాయణ, పెద్దిన నాగ సత్యనారాయణ, కాల్నీడి రాంబాబు, గండబోయిన శ్రీను, ఆచంటసూర్యనారాయణ, పిన్నమనేని. మధు, నల్లూరి చలపతిరావు, మండంఆదిత్య కుమార్, పేరం రాంబాబు, కొల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా బలహీన వర్గాలకు జమాల్ ఖాన్ తోడుగా ఇంటి నిర్మాణానికి జెకె సిటీ ట్రస్ట్ ద్వారా

# సామాగ్రి దానం

**చింతూరు, పెన్ పవర్ జూన్ 28:**

చింతూరు మండలం ముకునూరు గ్రామానికి చెందిన బెల్లల రమణమ్మ కుటుంబానికి జెకె సిటీ ట్రస్ట్ చేత ఇంటి నిర్మాణ సామాగ్రి దానం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ట్రస్ట్ ద్వారా 10 సిమెంట్ రేకులు, 10 ఇనుప పైపులు అందజేయడం జరిగింది.

ఆర్థికంగా వెనుకబడిన రమణమ్మ కుటుంబానికి ఇల్లు నిర్మించుకునే స్థోమత లేకపోవడంతో జమాల్ ఖాన్‌ను ఆశ్రయించి సహాయం కోరారు. మానవతా దృక్పథంతో స్పందించిన జమాల్ ఖాన్, తక్షణమే ట్రస్ట్ ద్వారా అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాదర్ తదితరులు పాల్గొన్నారు. పేద ప్రజలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్న జమాల్ ఖాన్, జెకె సిటీ ట్రస్ట్ సహకారం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు.




# కార్మిక హక్కుల రక్షణ కోసం సీఐటీయూ పిలుపు

- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, హక్కుల కోసం కార్మికుల ఘన పోరాటం సిద్ధం
- జూలై 9 సమ్మెను విజయవంతం చేద్దాం



**చింతూరు, పెన్ పవర్ జూన్ 28:**

చింతూరు మండలంలో జిసిసి హమాలీ కార్మికుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంపచోడవరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ హాజరయ్యారు. సభలో వెంకట్ మాట్లాడుతూ, జిసిసి హమాలీ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు సంస్థను ప్రైవేటీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని, అక్కడ పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి మద్దతు అందించాలన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్మికుల పని గంటలను 8 నుంచి 12, 14 గంటలకు పెంచే ప్రయత్నం చేస్తుండటాన్ని తీవ్రంగా ఖండించిన వెంకట్, ఇది పెట్టుబడి దారులకు అనుకూలంగా ఉండి కార్మికులను దోచుకునే విధానమని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకూ కార్మిక హక్కులను కాలరాయడం, అనుకూల చట్టాలను రద్దు చేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నాయన్నారు.బ్రిటిష్ కాలం నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను బీజేపీ ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందని ఆరోపించారు. నాలుగు కొత్త లేబర్ కోడ్‌లతో కార్మికుల మీద దాడి జరుగుతోందన్నారు. కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, ప్రమాద బీమా, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, దేశవ్యాప్తంగా జూలై 9న నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని, కార్మికులు అంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఇది ఒక చారిత్రాత్మక సమరం అవుతుందని తెలిపారు.ఈ సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్, జిసిసి హమాలీ కార్మికులు స్వామి, చంద్రయ్య, దూలయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**అమలాపురం పెన్ పవర్ జూన్ 28 :**

సార్వత్రిక సంఘం జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే .ధనలక్ష్మి పిలుపునిచ్చారు.ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం అమలాపురం యుటిఎఫ్




ఎంప్లాయిస్ హోమ్ ఆఫీస్ వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీఎస్తేర్ రాణి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే .ధనలక్ష్మి పాల్గొని జిల్లాలో ఆశా వర్కర్స్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని ,సంబంధిత శాఖ మంత్రులు లు అనేకసార్లు కలిసి ఆశ వర్కర్స్ సమస్యల పరిష్కరించాలని కోరామని గుర్తు చేశారు .గత రెండు రోజుల క్రితం రాష్ట్ర కమిషనర్ తో మీటింగ్ జరిగిందని అందులో కొన్ని వర్క్ సంబంధించి సర్కులర్ విడుదల చేశారని ఆ సర్కులర్లో ఆశ వర్కర్లు ఏ పని చేయాలో చాలా స్పష్టంగా ఉందని అన్నారు.ఆశ వర్కర్ ఎవరు అదనపు పనులు చేయరాదని అదనపు పనులు చేయడం వల్ల ఆశ వర్కర్ల అందరూ అనారోగ్యాన్ని గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చెందారు. 62 సంవత్సరాలు వయోపరిమితి జీవో బెనిఫిట్స్ జీవో మరి కొన్ని జీవోలు రావాల్సి ఉందని అన్నారు. జీవోలు వచ్చేవరకు యూనియన్ పోరాటాలు చేస్తుందని రాష్ట్ర ఇచ్చిన పిలుపులు జిల్లాలో తుచ తప్పకుండా పాటించాలని, ఐక్యంగా ఉండి ఉద్యమాల ద్వారా హక్కులు సాధించుకోవాలని తెలియజేశారు. జులై 9 కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులు ఆశ వర్కర్లు అందరూ సమ్మె పాల్గొని సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ పాల్గొని ఆశ వర్కర్లపై పని ఒత్తిడి తగ్గించి, నాణ్యమైన సెల్ ఫోన్లు,కనీస వేతనం 26,000, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు .జులై 9 న దేశంలో జరుగుతున్న సమ్మెలో అన్ని మండల కేంద్రాల్లో నిరసన, ప్రదర్శనలలోఆశా లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలక సుభాషిని కార్మికులు ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుర్రాల జీబీ ,మంగాదేవి ,వెంకటలక్ష్మి, బొంతు సుజాత, ఉల్లింగి శ్రీలక్ష్మి ,ఈశ్వరి, కనకదుర్గ ,భూలక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజన భూములపై ఆక్రమణలు ఆదివాసుల ఉగ్ర హెచ్చరిక

## నాన్ ట్రైబల్స్ అక్రమాలపై చర్యలు తీసేవరకు ఉద్యమం ఆగదు

## ఆదివాసి సంక్షేమ పరిషత్






**చింతూరు, పెన్ పవర్ జూన్ 28:**

ఏజెన్సీలో వేల ఎకరాల ఆదివాసి, ప్రభుత్వ భూములు గిరిజనయేతరుల కబ్జాలో ఉన్నాయని ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) తీవ్రంగా మండిపడింది. సరంపేట గ్రామంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఈ భూములపై నాన్ ట్రైబల్స్ అక్రమ వ్యవసాయాలు చేస్తున్నారని, అధికారుల హస్తం తోడుగా ఉందని ఆరోపించారు. ప్రభుత్వ భూమిలోని పంటను నాన్ ట్రైబల్స్‌కు విక్రయించడం చట్టవిరుద్ధమని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వందల ఎకరాల భూముల్లో పామాయిల్ తోటలు, చెరువులు, జీడి మామిడి తోటలు ఏర్పాటు చేసి ప్రభుత్వ చట్టాలను లంఘిస్తున్నారని విమర్శించారు. మార్కింగ్ చేసిన అక్రమ కట్టడాలను అధికారులు కావాలని వదిలిపెట్టి, నాన్ ట్రైబల్స్‌కు అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించిన వారు అధికారం ఉన్నవారు లంచాల ద్వారా న్యాయం మింగుతున్నారంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆక్రమణలు, అక్రమ మైనింగ్, అధికారుల దోపిడీపై తక్షణ చర్యలు తీసుకోవాలని, లేదంటే నాన్ ట్రైబల్స్ కట్టడాల కూల్చివేత వరకు ఐక్య ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ నాయకులు పీట ప్రసాద్, కారు నాగరాజు, సింగోజి సత్తిబాబు, కారు సావిత్రి, సాగిన వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో ఆదివాసులపై కుట్ర ఆపాలి

**ప్రకృతితో జీవించే ఆదివాసులను అడవుల నుండి బయటకు పంపాలనుకోవడం మానవత్వాన్ని తాకట్టు పెట్టడమే**

**గ్రామసభలను వెంటనే నిలిపివెయ్యాలి... గిరిజన సంఘం డిమాండ్**





**చింతూరు, పెన్ పవర్ జూన్ 28:**

ఏజెన్సీ ఆదివాసులను అడవుల నుంచి బయటకు తోలగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కుట్ర పన్నుతున్నాయని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు సీసం సురేష్ తీవ్రంగా ఆరోపించారు. లక్కవరం గ్రామంలో శనివారం నిర్వహించిన గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామసభల పేరుతో ఆదివాసీల భూములను లూటీ చేసే కుట్రను ప్రతి ఒక్క ఆదివాసి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

వైల్డ్ లైఫ్ నేషనల్ పార్క్ పరిధిలోని పది కిలోమీటర్ల లోపల గ్రామాల్లో ఎకో జోన్‌కు గ్రామసభల ద్వారా సమ్మతి తీర్మానాలు తీసుకుంటూ, సహజ వనరులను కార్పొరేట్ పేటకారులకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

అంబానీ, అదానీలకు అడవులను దోచిపెట్టేందుకు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ, గ్రామసభలపై తక్షణమే నియంత్రణ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎకో జోన్ వ్యతిరేక తీర్మానాలను వెంటనే గ్రామ సభల ద్వారా పంపించాలని సూచించిన ఆయన, ప్రకృతితో జీవించే ఆదివాసులను అడవుల నుండి బయటకు పంపాలనుకోవడం మానవత్వాన్ని తాకట్టు పెట్టడమే అని మండిపడ్డారు. ఇక జులై 6న లక్కవరం గ్రామంలో నిర్వహించనున్న చింతూరు మండల గిరిజన సంఘం మహాసభను విజయవంతం చేయాలని, ఈ మహాసభల్లో రాష్ట్ర నాయకులు లోతా రామారావు, బొప్పన కిరణ్, పులి సంతోష్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఈ మహాసభలో సీఎం హామీల అమలుపై చర్చించడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్నీతులపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి కారం నాగేష్, నాయకులు పోడియం లక్ష్మణ్, మడకం చిన్నయ, కలముల మల్లేష్, సోడే లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్‌తో రాజోలు ఎంపీపీ మృతి....



**అమలాపురం /రాజోలు పెన్ పవర్, జూన్ 28:**
అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు మండల పరిషత్ అధ్యక్షుడు కేతా శ్రీనివాసరావు బ్రెయిన్ స్ట్రోక్ తో అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచారు. ఆయన మృతికి స్థానిక ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ కూటమి నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలియజేశారు.

# వాడపల్లి క్షేత్రంలో భక్తుల సందడి

## చందన స్వరూపుడి వెంకన్నకు ప్రత్యేక సేవలు









**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 28**
డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం యాత్రికుల కోసం ముఖ్య ఆధ్యాత్మిక కేంద్రమైంది. శనివారం ఆలయంలో ప్రత్యేక సేవలు ౦ మేలుకొలుపు సేవ, అలంకరణ, సుప్రభాత సేవలు నిర్వహించబడ్డాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు మంచి ఏర్పాట్లు చేశారు (మందుబలమైన క్యూ లైన్లు, మంచినీటి సౌకర్యం మొదలైనవి). ఏడు వారాల నోము కొనసాగించిన భక్తులు ఆలయ ప్రదక్షిణలు నిర్వహిస్తూ గోవింద నామాలతో మారుమోగారు. స్వామి వారి ప్రత్యేక దర్శనం, తీర్థప్రసాదాల పంపిణీ, అన్న ప్రసాద వితరణ జరిగింది. అమ్మవారి వసంత మండపంలో నిత్య కళ్యాణం, అష్టోత్తర పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక తృప్తి కలిగించే విధంగా సేవలు, వేడుకలు నిర్వహించగా, భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి కృపను పొందారు. సాంస్కృతికంగా భక్తి పరంగా ఇది భక్తుల నమ్మకానికి కేంద్రంగా నిలిచింది శనివారం ఒక్కరోజే స్వామి వారి ఆదాయం 55,94,479 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ తెలిపారు.

## పెనికలపాడులో తాగునీటి కొరతపై

# సీపీఎం ఆవేదన..

చేతి పంపు కూడా పనిచేయదు-సీపీఎం నేత లోకనాథం

పోలవరం నిర్వాసితులకు తాగునీరు కరువు - మౌలిక వసతులపై ప్రశ్నల వర్షం

తాగునీరు లేదు, మరుగుదొడ్లు అసంపూర్ణం-పెనికలపాడు పరిస్థితిపై సీపీఎం ఆగ్రహం..





**దేవీపట్నం,పెన్ పవర్,జూన్28:**
పోలవరం నిర్వాసితుల సమస్యలు నేటికీ పరిష్కారం కానివి అనడానికి పెనికలపాడు గ్రామం ఉదాహరణగా నిలుస్తోంది. ఈ గ్రామంలో తాగునీటి కొరత తీవ్రమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి లోకనాథం ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఒకే ఒక్క చేతి పంపు కూడా పనికి రాకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన కాలనీలో మౌలిక సదుపాయాలు లేవని,ముఖ్యంగా తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక మరుగుదొడ్ల నిర్మాణం కూడా అసంపూర్ణంగా ఉండడంతో ప్రజలు బహిరంగ ప్రాకృతికి దిగుతున్నారని ఆరోపించారు. పరిపాలన యంత్రాంగం ఎందుకు ఈ గ్రామాన్ని పట్టించుకోవడం లేదని లోకనాథం ప్రశ్నించారు. నిర్లక్ష్యానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిస్థితిని తక్షణమే మెరుగుపరచాలని,తాగునీరు, శుభ్రత వంటి మౌలిక హక్కులను నిర్లక్ష్యం చేయొద్దని సీపీఎం నేతలు ప్రభుత్వాన్ని ఆవాహించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సీపీఎం నాయకులు కిరణ్,వాణిశ్రీలు పాల్గొన్నారు.

## లీడ్స్ కాటుకపల్లి ప్రాజెక్ట్ ద్వారా

# గ్రామ అభివృద్ధికి కీలక సహకారం

## సూరకుంట గ్రామంలో ఎఫ్ఎఫ్‌వీడీపీ రొటేషనల్ కార్యక్రమం విజయవంతం






**చింతూరు, పెన్ పవర్, జూన్ 28:**
సూరకుంట గ్రామంలో యూత్ ప్రెసిడెంట్ తోడం క్రాంతి, వైస్ ప్రెసిడెంట్ నూప విష్ణు ఆధ్వర్యంలో ఎఫ్ఎఫ్‌వీడీపీ ప్రాజెక్ట్ రొటేషనల్ కార్యక్రమం జరగ్గా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీడ్స్ కాటుకపల్లి డైరెక్టర్ ఫాదర్ యేసు రత్నం హాజరయ్యారు. ఈ సమావేశంలో కాటుకపల్లి, తాటిలంక, బలిమెల, రామచంద్రపురం, చిమ్మిలవాగు వి.డి.సి.ల ప్రతినిధులు పాల్గొన్నారు. లీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా సూరకుంట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టిన విధానాన్ని ఈ సమావేశంలో విశ్లేషించారు. గ్రామ వి.డి.సి. కమిటీ మాట్లాడుతూ, గతంలో గ్రామంలో ఐక్యత లేక అభివృద్ధి కుంటుపడిందని, గోటుల ఏర్పాటుతో గ్రామంలో ఐక్యత ఏర్పడిందని తెలిపారు. లీడ్స్ సంస్థ ద్వారా గ్రామానికి వాటర్ ప్లాంట్, పిల్లల కోసం స్కాలర్షిప్‌లు, హౌసింగ్ సపోర్ట్, హెల్త్ సపోర్ట్, మిల్లులు, షాపుల ఏర్పాటుకు ఆర్థిక సహాయాలు లభించాయన్నారు. ప్రతి ఏడాది దాదాపు రూ. 8 నుండి 9 లక్షలు గ్రామ అభివృద్ధికి ఖర్చు చేసినట్లు వెల్లడించారు. 2025 సంవత్సరంలో సూరకుంట గ్రామ ఎత్తిపోతల పథక మరమ్మతులకు రూ. 13 లక్షలు ఖర్చు పెట్టి ప్రాజెక్టును పునరుద్ధరించినందుకు గ్రామస్తులు లీడ్స్ డైరెక్టర్ ఫాదర్ యేసు రత్నం కి, సంస్థ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సెక్రటరీ నూప కోటేష్, జాయింట్ సెక్రటరీ సుబ్బరాజు, పీసా కార్యదర్శి సోయం అర్జున్, తోడం జోగయ్య, విడిసి కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ సోడే ధర్మమ్మ, సోడే రాములమ్మ, చంద్రకళ, రాఘవ, రమ, భూమిక, లక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## అంతర్వేది నృసింహుని సేవలో న్యాయమూర్తి



**అమలాపురం / సఖినేటిపల్లి పెన్ పవర్, జూన్ 28:**
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ని పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి కుటుంబ సమేతంగా స్వామిని దర్శించు కొనినారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆలయ అర్చక స్వాములు చే వేదసిర్వాదం అందించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకట ప్రసాద్ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేసినారు. ఈ రాజోలు సబ్ జార్జ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభగల విద్యార్థులకు దాట్ల సూర్యనారాయణ రాజు

# ఉత్తమ పురస్కారం

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 28:**
జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో 2024 -2025 విద్యా సంవత్సరంలో రామవరం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా వారికి శనివారం శ్రీ దాట్ల సూర్యనారాయణ రాజు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి శ్రీ దాట్ల సూర్యనారాయణ రాజు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ పురస్కారాలు అందించడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు తమ సామాజిక బాధ్యతను గుర్తించి, తోటి వారిని గౌరవిస్తూ నడుచుకుని, సత్ప్రవర్తన కలిగి ఉత్తమ పౌరులుగా మెలగాలని కోరారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సౌకర్యాలు అరకొరగా ఉండేవని, కానీ ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. గతంలో పదవ తరగతిలో 360 మార్కులు వస్తే ఎంతో గొప్పగా చెప్పుకునే వారని, కానీ ఇప్పుడు వందకి 99 మార్కులు వచ్చిన సరే ఈ పోటీ ప్రపంచంలో ఏదో కోల్పోయిన బాధ విద్యార్థులలో కనిపిస్తుందని అన్నారు. విద్యార్థులలో పోటీ తత్వం పెరిగింది కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులకు ఉత్తమ పురస్కారాలు అందించిన ట్రస్ట్ అధినేత దాట్ల రమేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ దొడ్డ శ్రీను, జనసేన నాయకుడు మొగలి గంగాధర్, విద్యా కమిటీ చైర్మన్ అడబాల ఫకీర్, కూటమి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సేవలో

# డిప్యూటీ కలెక్టర్..

**అమలాపురం పెన్ పవర్, జూన్ 28:**
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ని సిఆర్డిఎ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అమరావతి నెల్లి వెంకట భోగ వసంత రాయుడు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేదాశీర్వచనం అందించి శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదంను ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకట ప్రసాద్ అందజేయతమైనది. శ్రీ స్వామి వారి ప్రసాద విక్రయములు, ప్రత్యేక దర్శనములు, వివిధ సేవల ద్వారా రూ.1,04,589.లు, అన్నదాన ట్రస్ట్ విరాళముల ద్వారా రూ.1,13,047. లు వెరశి మొత్తం రూ.2,17,636. లు ఆదాయం వచ్చినట్లు అసిస్టెంట్ కమీషనర్ ఏం కే టి ఎం వి ప్రసాద్ తెలియజేశారు.

## పలువురు వైసీపీ నాయకులను పరామర్శించిన
# తోట నరసింహం,తోట శ్రీరాంజీ

**గోకవరం, పెన్ పవర్,జూన్ 28 :**
మండలకేంద్రం గోకవరంలో పలువురు వైసీపీ నాయకులను శనివారం మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం,యువ నాయకులు వైస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ పరామర్శించారు. గోకవరం గ్రామానికి



చెందిన వైసీపీ నాయకులు గ్రామ పంచాయతీ 15వ వార్డు మెంబర్ పదిలం అప్పారావు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బదిరెడ్డి సూర్య ప్రకాష్ గారి కుమారుడు బదిరెడ్డి సాయి సందేశ్ (సన్నీ) మృతి చెందడంతో వారిని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా తోట నటసింహం మాట్లాడుతూ మీరు ఎటువంటి మనోవేదన చెందవద్దని మీకు అన్ని విషయాలు అండగా ఉంటానని వారి కుటుంబాలకు ధైర్యాన్ని కలుగు చేశారు.ఆయన వెంట మాజీ సొసైటీ అధ్యక్షులు దాసరి చినబాబు, సుంకర రమణ, దాసరి తమ్మన్న దొర,రాష్ట్ర వైస్సార్ సీపీ పంచాయతీ రాజ్ విభాగం జాయింట్ సెక్రటరీ సుంకర వీరబాబు, జడ్పీటీసీ దాసరి శ్రీరంగరమేష్, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పాటి రాంబాబు,జగ్గంపేట మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రావుల గణేష్ రాజా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ అడ్వైజర్ గుల్లా ఏడుకొండలు, వైస్ ఎంపీపీ మడికి మైనరబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మిట మోహన్, కర్రి సూరారెడ్డి, అధికారి బుజ్జి, గోకవరం టౌన్ కన్వీనర్ బాడితబోయిన చిన్న, వీర్ల వెంకటేశ్వరరావు,ఇనకోటి దివానం, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందూరి బుజ్జి,షేక్ వలీ, తుమ్మల వెంకట రామారావు పాల్గొన్నారు.

## మండలంలో పారిశుద్ధ్యంపై
# అధికారులు కఠిన చర్యలు

### గొల్లపాలెం, కాజులూరు, మంజేరు గ్రామాల్లో డ్రైనేజీ శుభ్రత
### చెత్త సేకరణకు ప్రత్యేక దృష్టి





**కాజులూరు, పెన్ పవర్ జూన్ 28:**
మండల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్టు అధికారులు తెలిపారు. గొల్లపాలెం, కాజులూరు,మంజేరు , ఆర్యవటం, తదితర గ్రామాలలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైనేజీ కూడికల తీత, చెత్త సేకరణ వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులను మండల విస్తరణాధికారి కె. రవి ప్రసాద్ స్వయంగా పర్యవేక్షిస్తూ మార్గనిర్దేశం చేశారు. కాజులూరులో డోర్ టూ డోర్ చెత్త సేకరణ ముమ్మరంగా కొనసాగుతోంది. పంచాయతీ కార్యదర్శి కె. ఈశ్వరి స్థానిక మహిళలకు ఐవి ఆర్ ఎస్ కాల్స్ ప్రాధాన్యతను వివరించి, పారిశుధ్ధ్యంపై అవగాహన కల్పించారు. పారిశుధ్య సిబ్బంది పలు వీధుల్లో ఇంటింటికీ చెత్త సేకరించి, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించారు.ఇక గొల్లపాలెం, మంజేరు గ్రామాలలో డ్రైనేజీ , సిల్ట్,పూడికలను శుభ్రపరిచి, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం కోసం ప్రజలు ముందుకు వచ్చి సహకరించాలని పంచాయతీ అధికారులు కె.రవి ప్రసాద్,కె.ఈశ్వరి, కె.సూరిబాబు, ఎస్ ఎస్ ఎస్ రావు, తదితరులు విజ్ఞప్తి చేశారు.పారిశుధ్యాన్ని ప్రోత్సహించే చర్యల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని మండల అధికారులు పేర్కొన్నారు.

## మండల సహకార
# సంఘం చైర్మన్ తోటకూరి

**కూనవరం,పెన్ పవర్,జూన్ 28.**
కూనవరం మండల సహకార సంఘ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు తోటకూరి వెంకటేశ్వరరావు ని నియమించారు.సొసైటీ డైరెక్టర్లుగా బిజెపి పార్టీ నాయకుడు నోముల సత్యనారాయణ,తెలుగుదేశం పార్టీ సేలం సత్యం నియమించారు.ఎమ్మెల్యే మిర్యాల శిరీష,విజయ్ భాస్కర్ కి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ధన్యవాదాలు తెలిపారు.







# ఎస్సీ వర్గీకరణ మోడీ, బిజెపి కుట్ర

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 28:**
ఎస్సీ వర్గీకరణ మోడీ, బిజెపి కుట్ర అని మాల మహానాడు అండ్ రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. శనివారం జగ్గంపేటలో ఆర్ఎస్ రత్నాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో ముగ్గురికి బెనిఫిట్ జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ లిస్టులో 59 కులాలు, దేశవ్యాప్తంగా 1108 కులాలు ఉన్నాయన్నారు. అయితే వందలో రిజర్వేషన్ వల్ల ముగ్గురికే బెనిఫిట్ కలుగుతుందన్నారు. ఈ మూడు సీట్లను తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో 59 కులాలకు ఎలా పంచుతారని రత్నాకర్ ప్రశ్నించారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశీవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా సమంగా ఈ మూడు సీట్లను పంచుతారో తెలపాలన్నారు. ఇదే ఎస్సీ వర్గీకరణ అంటే అని వివరించారు.



దళితులు రాజ్యాధికారం వైపు కన్నెత్తి చూడకుండా, రిజర్వేషన్ పేరుతో పడేసిన ఎంగిలి మెతుకుల కోసం, నిరంతరం కొట్టుకు చచ్చే విధంగా దళితుల ఐక్యతను దెబ్బతీసి, రాజకీయం చేయడమే వారి లక్ష్యం అన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెర పైకి తీసుకువచ్చారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని వర్గాల రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి ఎస్సీ వర్గీకరణ ముసుగులో తొక్కేస్తా ఉన్నాయన్నారు. ఎస్సీ నాయకులు ఎవరూ కూడా, రాజకీయ పార్టీలకు తొత్తులుగా మారిపోయారన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు మాల జాతిని తొక్కేస్తా ఉన్న, ఎవరూ కనీసం నోరు మెదపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగినటువంటి ఎస్సీ వర్గీకరణ టెంపరరీ మాత్రమే అన్నారు. ఈ వర్గీకరణ తీర్పుని, చట్టాన్ని వెనక్కి తీసుకునే అంతవరకు ప్రజాస్వామ్యత పోరాటం నిరంతరం కొనసాగుద్దన్నారు. మాల సోదరులంతా ఇకనైనా కళ్ళు తెరిచి బయటకొచ్చి శాంతియుత పోరాటం చేసి మన ఐక్యతను చాటాలన్నారు. లేకపోతే మాల జాతి చరిత్రలో కలిసిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, కనికెళ్ళ నాని, కూసి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి ఉత్సవాలకు శ్రీగణేశం

## భక్తులెంతయినా విచ్చేయవచ్చు

**రాజవొమ్మంగి, పెన్ పవర్ జూన్ 28**
రాజవొమ్మంగిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జూలై 10న ప్రారంభమవనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఆధ్యాత్మిక పరంగా భక్తులకు ప్రత్యేక అనుభూతిని కలిగించే ఉత్సవాల షరతు ఈ రోజు నుంచి ప్రారంభమవుతుంది. జూలై 9వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ సాయిబాబా పల్లకీసేవ గ్రామ వీధుల్లో వైభవంగా జరగనుంది. భక్తుల గీతాల నడుమ సాయిబాబా దివ్య రూపాన్ని దర్శించేందుకు భక్తులందరినీ స్వాగతిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రేపటి నుంచే ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు ఆలయ ఆవరణలో భజన కార్యక్రమాలు జరుగనున్నాయి. పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు ఇలా అన్ని వయస్సులవారూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. కనీసం అరగంట సమయాన్ని భజనలకు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.విరాళాలు అందించదలచిన భక్తులు ఆలయ కమిటీని సంప్రదించి రసీదు తీసుకోవచ్చని వారు తెలిపారు. గురువారం జరిగే అన్నదాన కార్యక్రమాలు, ఆలయ అభివృద్ధి మరియు పూజా సేవల నిర్వహణ కోసం భక్తుల నుండి శక్తిమేరకు ఆర్థిక సహాయం కోరుతున్నామని వివరించారు. "ఈ గురుపౌర్ణమి ఉత్సవాలు సాయిబాబా భక్తులందరికీ శాంతి, సౌభాగ్యం, సత్ప్రవర్తనకు పునాది కావాలని ఆకాంక్షిస్తున్నాం" అని ఆలయ



కమిటీ సందేశం ఇచ్చింది. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ రాజవొమ్మంగి, అల్లూరి సీతారామరాజు జిల్లా – 533436, ఫోన్: 94411382847 / 6301437774 / 8331857522.

## ఒక్క అర్జీతో స్పందించిన
# ఎమ్మెల్యే మిర్యాల శిరీష

### పట్టుచీరు గ్రామ విద్యుత్ సమస్యకు ముగింపు
### గ్రామస్తుల నుండి ఎమ్మెల్యేకు పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపారు

**చింతూరు, పెన్ పవర్, జూన్ 28:**
ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని పట్టుచీర గ్రామం ఎన్నో ఏళ్లుగా తలెత్తుతున్న లో వోల్టేజ్ సమస్యకు చివరకు పరిష్కారం లభించింది. గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఈ సమస్య కారణంగా టీవీలు, ఫ్రిజ్లు, కూలర్లు, మిక్సీలు దెబ్బతింటున్నాయి. ఈ అంశాన్ని తెలుగుదేశం పార్టీ పంచాయతీ కమిటీ దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్థులు, ఇటీవల జరిగిన ప్రజాదర్బార్



కార్యక్రమంలో తమ ఆవేదనను రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిర్యాల శిరీష భాస్కర్ కి ఒక్క అర్జీ ద్వారా వ్యక్తపరిచారు. అర్జీ అందిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. అనంతరం తన ప్రత్యేక నిధుల నుండి రూ.4 లక్షల విలువైన ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ స్తంభాలు మంజూరు చేశారు. చాలా కాలంగా ప్రజలను ఇబ్బంది పెట్టిన సమస్యకు శాశ్వత పరిష్కారం కలిగింది. ఈ సందర్భంగా నూతన ట్రాన్స్ఫార్మర్



ప్రారంభ కార్యక్రమంలో గ్రామస్తులు ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ కి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మనోగతానికి ప్రతిబింబంగా స్పందించిన ఎమ్మెల్యేకు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ప్రజల సమస్యలకు ప్రభుత్వం మద్దతుగా ఉండటం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కనితి మధు అధ్యక్షతన, ఎటపాక మండల టీడీపీ అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు, ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య, జనసేన మండల ఉపాధ్యక్షులు మొల సతీష్, వాసంశెట్టి రామకృష్ణ, ఇతర నాయకులు బాదావత్ స్వామి, పెళ్ళాం సత్యం, తులసి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ
# గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

**గోకవరం , పెన్ పవర్, జూన్ 28 :**
ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ గ్రాడ్యుయేషన్ డే సంబరాలను గోకవరంలోని ప్రయివేటు ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నాలుగు సంవత్సరములు, రెండు సంవత్సరములు దిగ్విజయంగా చదువుకొని పట్టభద్రులైన సందర్భంగా ఆ విద్యార్థిని విద్యార్థులకు వారి ఫార్మసీ డిగ్రీ పట్టాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు మాట్లాడుతూ తమ 2022 బ్యాచ్ విద్యార్థులు



జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అన్ని కాలేజీల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన బ్యాచ్ అని ఈ విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు పొందాలని అన్నారు. సెక్రటరీ నాగమణి మాట్లాడుతూ ఆదర్శలో గ్రాడ్యుయేషన్ డే జరిపించడం ఇదే మొదటిసారి అని ఈ సంవత్సరం విద్యార్థులు వరుసగా రెండు సెమిస్టర్ లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని దీనికి ప్రధాన భూమిక మా అధ్యాపక బృందం అని సభాముఖంగా అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ 2003 సంవత్సరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొట్టమొదటి ప్రైవేట్ ఫార్మసీ కాలేజీగా ఆదర్శకాలేజీ స్థాపించడం జరిగిందని మొదటి సంవత్సరంలోనే రాష్ట్రస్థాయిలో ఐదు స్టేట్ ర్యాంకులు రావడం జరిగిందని 2008లో బీఫార్మసీ ప్రారంభించడం జరిగిందని జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ పరిధిలో యూనివర్సిటీ ప్రథమ ర్యాంకు సాధించిన బ్యాచ్ అని తెలియజేశారు.విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత శాతం పెరగడానికి ప్రధాన కారణం అధ్యాపక బృందమని తెలియజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పి సి ఐ మెంబర్ ప్రసాద్ రెడ్డి ని ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ కనకరాజు సెక్రటరీ నాగమణి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోకవరం మండలం ప్రముఖులు దాసరి తమ్మన్న దొర, మాజీ జెడ్పీటీసీ పాలూరిబోస్, బత్తుల సత్తిబాబు, దాసరి చినబాబు, పసుమర్తి బుజ్జి, చోడిశెట్టి గోపి, చక్రవర్తి తదితరులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆర్ అండ్ బి అధికారులతో రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, పెన్ పవర్, జూన్ 28:**
సీతానగరం మండలంలో సీతానగరం తొర్రేడు మీదుగా ఆర్ - బి రోడ్డు నిర్మాణం లో భాగంగా రఘుదేవపురం గ్రామంలో జరుగుతున్న రోడ్డు మరియు కల్వర్టు పనులను శనివారం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అధికారులు, రోడ్డు కాంట్రాక్టర్ మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా




ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గతంలో తొర్రేడు నుండి చిన్నకొండెపూడి వరకు రోడ్డు మంజూరు చేయబడిందని సకాలంలో రోడ్డు పూర్తి చేయకపోవడం వలన బిల్లులు అన్ని పెండింగ్ లో ఉండిపోయాయి అని దీని వల్ల ప్రజలందరూ భయంకరమైన నరకయాతనఅనుభవిస్తున్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్ మీద, ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తే దానిలో ఉన్న లోపాలు అన్ని బయటకు వచ్చాయి అనిపలు మార్లు ఆర్ %ఒ% బి అధికారులు, కాంట్రాక్టర్ లతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసిన తర్వాత ఒక వారం రోజుల్లో పనులు ప్రారంభించి 3 నెలల కాలంలో పనులు పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నాము అని చెప్పినట్టుగానే 3 నెలల్లో రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చిన్నకొండెపూడి నుండి చీపురుపల్లి వెళ్లే రోడ్డు, రాజానగరం నుండి గాదరాడ, చిన్నకొండెపూడి నుండి ముగ్గళ్ల రోడ్డు ఎన్ డి బి నిధులతో మంజూరు అయినప్పటికీ గత ప్రభుత్వంలో బిల్లులు రాక పనులుచేపట్టలేదు అని త్వరలో ఈ రోడ్డు పనులు అన్ని పునః ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనతెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్త సేకరణ పై అవగాహన



**పెనుమంట్ర,పెన్ పవర్,జూన్-28:**
మండల కేంద్రం ఆచంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం తడి పొడి చెత్త సేకరణ, వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ క్లీన్ విలేజ్ పై ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ పంచాయతీ సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త అంటే ఏమిటి? పొడి చెత్త అంటే ఏమిటి?పంచాయతీ హరిత రాయబారులు ఏ విధంగా గృహాలనుండి సేకరించాలి ఈ ప్రక్రియపై వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్ కు ప్రజలు ఏ విధంగా స్పందించాలి?చెత్త నుండి సంపద తయారీ వంటి అంశాల పై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నరసింహా రావు, జానకి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్‌గా మాచినేని రాజేష్

**చింతూరు, పెన్ పవర్, జూన్ 28:**



ఎటపాక మండల సహకార సంఘం (సొసైటీ) చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాచినేని రాజేష్ నియమితులయ్యారు.
గ్రామీణాభివృద్ధికి అనేక మార్గాల్లో కృషిచేస్తున్న రాజేష్ ఈ పదవికి ఎంపిక కావడంపై ఎటపాక ప్రాంత టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా రాజేష్ నియామకానికి కారకులైన రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష విజయ్ భాస్కర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్, జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి కు ఎటపాక తెలుగుదేశం పార్టీ తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.మాచినేని రాజేష్ నేతృత్వంలో సహకార సంఘం మరింత బలోపేత మవుతుందని, రైతులకు, గ్రామీణులకు ప్రయోజనం కలగాలని ఆశాభావం వ్యక్తమవుతోంది. గ్రామీణ యువతలో ఆయన నాయకత్వానికి మంచి ఆదరణ ఉంది. ఈ నేపథ్యంలో ఈ పదవి ఆయనకు మరో బాధ్యతను కల్పించిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# మండల స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి, ఎం వై ఎస్, ఎంఎస్ఎఫ్, విహెచ్పిఎస్, కమిటీల నిర్మాణం

**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 28**
డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలంలోని మెర్లపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెల్సీ పి, యువసేన (ఎంవై ఎస్), విద్యార్థి ఫెడరేషన్ (ఎం ఎస్ ఎఫ్), వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్) మండల కమిటీల నిర్మాణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పిలుపు తో, గ్రామస్తుల సహకారంతో కొమ్మర రాఘవ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ డా. సామ్రాట్ కె.బి మధు మాదిగ, జిల్లా కో ఇన్చార్జ్ సూరి మాదిగ, జిల్లా అధ్యక్షులుసవరపు భైరవమూర్తి మాదిగ, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నూతన కమిటీలను ప్రకటించారు. జూలై 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాల్సిందిగా పిలుపునిచ్చారు. మండల కమిటీల నూతన బాధ్యులు, ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు: లకారపు చంద్ర శేఖర్ (వెలిచేరు),ఉపాధ్యక్షుడు: యార్లగడ్డ సుదీర్ (మెర్లపాలెం)ప్రధాన





కార్యదర్శి: పోసిపోయిన రాజు (వాడపల్లి)సహాయ కార్యదర్శి: నేకురి ప్రకాష్ (కట్టుంగ)ఎం ఎస్ పి %-% మహాజన సోషలిస్టు పార్టీఅధ్యక్షుడు నేకురి కృష్ణ (కట్టుంగ),ఉపాధ్యక్షుడు యార్లగడ్డ ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి పోసిపో రాజుకార్యదర్శి యార్లగడ్డ రమేష్ సహాయ కార్యదర్శిదిరిసిన ఆంజనేయులు,కోశాధికారి కొల్లి కనకం, ఎం వై ఎస్ మాదిగ యువసేన,అధ్యక్షుడు: లంకా ప్రేమకుమార్, ఉపాధ్యక్షుడు,కౌలురి కళ్యాణ్,ప్రధాన కార్యదర్శి కొల్లి విజయ్, కార్యదర్శి ఉందుర్తి సుమన్,సహాయ కార్యదర్శి చిర్రా సురేష్, ఎమ్మెస్ ఎఫ్ స్టూడెంట్ ఫెడరేషన్అధ్యక్షుడు యార్లగడ్డ సుధాన్ను ఉపాధ్యక్షుడు గెల్ల జగదీష్ప్రధాన కార్యదర్శి కౌలురి రమేష్కార్యదర్శి యార్లగడ్డ రమేష్సహాయ కార్యదర్శి కౌలూరి సురేష్ బాబు, కోశాధికారి ఉందుర్తి శంకర్ విహెచ్పిఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితిఅధ్యక్షు డు కొల్లి కృపావరం అధ్యక్షుడు నేదునూరి సుబ్బారావు,ఈ కమిటీల రూపకల్పనతో, ఆత్రేయపురం మండలంలో సామాజిక న్యాయం, విద్యా ప్రోత్సాహం, యువజన నాయకత్వం, వికలాంగుల హక్కుల కోసం పోరాటం మరింత బలోపేతం కానుంది. కార్యక్రమం చివర్లో మిత్ర సమాజం ఐక్యతకు ప్రతీకగా జై ఎమ్మార్పీఎస్ నినాదాలు మారుమోగాయి. కార్యక్రమంలోగంధం యాకోబు, కాపా నాగరాజు మాదిగ, తొత్తరమూడి శ్రీను, ముప్పిడి రాజు మాదిగ, రాచర్ల అరుణ్ మాదిగ, చిరంజీవి మాదిగ తదితర యువకులు, నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల పెన్ డౌన్ నిరసన

**ఉంగుటూరు, పెన్ పవర్, జూన్ 28:**
పంచాయతీ కార్యదర్శులపై కొనసాగుతున్న పని ఒత్తిడిని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, విధుల్లో సమయపాలన పాటించేలా మార్గదర్శకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్యదర్శులు శనివారం పెన్ డౌన్ నిరసన



చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంఘం పిలుపు మేరకు ఉంగుటూరు మండల కార్యదర్శులు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఇందుకోసం మండలంలోని కార్యదర్శులంతా ఏలూరు కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో భాగస్వామ్యం అయ్యారు.ఈ సందర్భంగా ఉంగుటూరు మండల కార్యదర్శి బొడ్డు రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ, “పని భారం తగ్గించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలి” అని డిమాండ్ చేశారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 28:**
పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన



అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పన్నెండు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,57,320, అన్నదాన విరాళాల ద్వారా రూ. 63,296, కేశఖండన ద్వారా రూ. 5,000 తులాభారం ద్వారా రూ. 150, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 24,915, మొత్తం రూ. 2,50,681 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దోష నివారణకై శనీశ్వర స్వామి ఆలయానికి తరలివచ్చిన భక్తులు



**కొత్తపేట,పెన్ పవర్, జూన్28**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానంకు శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి గ్రహపీడిత దోషాలు తొలగిపోవాలని శనీశ్వరుని శివలింగానికి నువ్వుల నూనెతో అభిషేకాలు జరిపించుకున్నారు, భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు,సహాయకులు అన్ని ఏర్పాట్లు చేసినారు, దర్శన అనంతరం భక్తులు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలు స్వీకరించినారు .ఈ సందర్భంగా భక్తులు జరిపిన తైలాభిషేకములు ద్వారా 1లక్ష40వేల3వందల రూపాయలు.దాతలు ఇచ్చిన అన్న ప్రసాదం విరాళాలుగా 31వేల 4వందల53 రూపాయలులు మొత్తం వెరసి 1లక్ష71వేల7వందల53రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనరు దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు.

# రంగురాళ్ల క్వారీలు మూసివేత...




**అడ్డతీగల ,పెన్ పవర్, జూన్ 28**
శనివారం మండలంలోని తపస్సు కొండ సమీపంలోని రంగురాళ్ల క్వారీలను అడ్డతీగల రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఫారెస్ట్ సిబ్బంది కలసి ప్రమాదపరితంగా ఉన్న రంగరాళ్ల కార్యాలను మూసివేశారు .గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గుట్టుచప్పుడు కాకుండా కొంతమంది వ్యాపారులు రంగురాళ్ల క్వారీలను




తవ్వకాలు సాగిస్తున్నారు అన్న సమాచారంతో శనివారం ఫారెస్ట్ ఉన్నత అధికారులు సిబ్బంది వెళ్లి క్వారీలను మూసి వేయడం జరిగింది. దుప్పులపాలెం సమీపంలో ఉన్న తపస్సు కొండ చుట్టుపక్కల గ్రామాలకు ఫారెస్ట్ సిబ్బంది వెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా రంగురాళ్ల క్వారీలకు వెళ్లి తవ్వకాలు సాగిస్తే చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని , గతంలో రంగురాళ్ల క్వారీలు కూలి, పలువురు చనిపోవడం జరిగిందని, ఎవరు ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లొద్దని వెళితే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మూడు నెలల్లో నారాయణపురం వంతెన పనులు ప్రారంభం





ఉంగుటూరు, పెన్ పవర్ జూన్ 28:
నారాయణపురం వంతెన నిర్మాణ పనులను మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు ఇంజనీరింగ్ చీఫ్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నారాయణపురం వంతెనను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వంతెన ప్రాధాన్యతను, ప్రస్తుత ట్రాఫిక్ రద్దీ పరిస్థితిని అధికారుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ముందుగా భావించిన రూ. 20 లక్షల తాత్కాలిక మరమ్మత్తులు కొరకు నిధులు ఖర్చు చేస్తే అవి వృథా అవుతాయని అభిప్రాయపడిన ఆయన, కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వ అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వంతెన డిజైన్ లో భాగంగా మొత్తం 11 మీటర్ల వెడల్పు రోడ్డుతో పాటు, ఇరుపక్కల పాదచారుల కోసం ఫుట్‌పాత్ ఏర్పాటు చేసేలా రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. అన్ని అనుమతులు పూర్తయిన తర్వాత మూడు నెలల్లో పనులు ప్రారంభించనున్నట్లు అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.





### సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో

# ముందస్తు ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జూన్ 28:
ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గంలో పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్ల కోసం జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శనివారం రాత్రి సి ఎం ఓ కార్యాలయం నుంచి ముఖ్య కార్యదర్శి పి ఎస్ ప్రద్యుమ్న , ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎస్పీ డి నరసింహా కిషోర్, డి ఆర్వో టి సీతారామ మూర్తి, సిపివో ఎల్ అప్పల కొండ, డిఆర్ డి ఏ పిడి ఎన్విఎస్ మూర్తి, డీఐపిఆర్వో కె.లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో దిశా నిర్దేశనం చెయ్యడం జరిగింది. పెన్షన్ పంపిణీ, మార్గదర్శులు లబ్దిదారుల కుటుంబాలతో ముఖాముఖి, భద్రతా పరమైన ఏర్పాట్లు, గ్రామసభ తదితర అంశాలపై రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. జూలై ఒకటోవ తేదీన కొవ్వూరు నియోజక వర్గంలో కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పూర్తి స్థాయిలో విజయవంతం చేయడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. పెన్షన్ పంపిణీ కోసం లబ్ధిదారులు గుర్తింపు, మార్గదర్శులతో, లబ్ధిదారుల కుటుంబాల తో ముఖ్యమంత్రి ముఖాముఖి సంభాషించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ సభ వేదిక ద్వారా ప్రజలను, గ్రామస్తులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు అన్ని విధాలుగా పకడ్బంది ఏర్పాట్లు చెయ్యడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రోటోకాల్ అనుసరించి ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాల్సి ఉందన్నారు.

### గిరిజన పాఠశాలల అభివృద్ధిపై

# అధికారుల సమీక్ష సమావేశం..

**పాఠశాలల్లో మెనూ అమలు, పరిశుభ్రతపై అధికారుల దృష్టి..**

**గిరిజన విద్యా అభివృద్ధిపై సమీక్ష, చర్యలకు ఆదేశాలు..**

**విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించండి: డిప్యూటీ డైరెక్టర్..**

గంగవరం,పెన్ పవర్,జూన్28:
అడ్డతీగల పరిధిలోని గంగవరం, అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి మండలాలకు చెందిన ప్రభుత్వ గిరిజన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు తో సమావేశం గంగవరం ఏజీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్)రుక్మండయ్యా,ముఖ్య అతిథిగా పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరగాలని,పాఠశాలలో మెనూ అమలు సక్రమంగా ఉండాలని,ఆవరణ పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సిక్కు బోర్డర్స్ నిర్వహణలో నిఖార్సైన పద్ధతులు పాటించాల న్నారు. అలాగే విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు అడ్మిషన్ల పెంపు దిశగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. సమావేశం అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించి అక్కడి సౌకర్యాలపై అధికారులు అవగాహన పొందారు. ఈ సమావేశంలో ఏటిడబ్ల్యూఓ కృష్ణమోహన్, సూపరింటెండెంట్ కిషోర్,తదితర అధికారులు పాల్గొన్నారు.







### 150 మంది రోగులకు ఉచితంగా

# మందులు అందజేత

- వనవాసి కల్యాణ ఆశ్రమం డాక్టర్,శ్రీనివాస రావు
- మండల వివిధ పార్టీల నాయకులు గ్రామస్థులు
- మండల కో ఆర్డినేటర్,ఐ.వి.వి.ప్రసాద్

వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.28
మండలంలోని చిన్న మట్టపల్లి పరిధిలోని చింతరేగు పల్లి ఆంజనేయస్వామి గుడి వద్ద శనివారం వనవాసి కల్యాణ ఆశ్రమం విశాఖపట్నం కు సంబంధిచిన డాక్టర్,శ్రీనివాస రావు,ఆద్వర్యంలో ఉచితవైద్య శిబిరాన్ని ఉదయం ఎనిమి గంటల నుండి సాయంకాలం రెండుగంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ ఉచితవైద్య శిబిరంలో సుమారు నూటయాబై మంది రోగులకు వైద్యపరిక్షలు నిర్వహించి, తగిన మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వనవాసి కల్యాణ ఆశ్రమం మండల కోఆర్డినేటర్, ఐ.వి.వి. ప్రసాద్,మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో ఒకటి రెండు రోజుల ముందు గానే మైకు ద్వారా వైద్య శిబిరం గురించి ప్రచారం చేస్తామని, తెలిపారు. ప్రతినెల ఇరవై ఏడు,ఇరవై ఎనిమిది తేదీలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వి నియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ పార్టీల నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన

# జిల్లా పరిషత్తు సీఈఓ ఎం. శ్రీహరి

ఉంగుటూరు, పెన్ పవర్ జూన్ 28:



ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో ఉన్న చెత్త పదార్థాల నిర్వహణ కేంద్రం (స్వచ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ )ను పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం. శ్రీహరి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సంపద తయారీ కేంద్రాల్లో సెగ్రిగేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే గ్రామస్తులు తడి, పొడి చెత్తను వేరు వేరు చేసి ఇవ్వాలి. ఇందుకోసం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి" అని సూచించారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రతి నెలా స్వచ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ వద్ద సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాందే లక్ష్మి సునీత, ఎంపీడీవో రాజ్ మనోజ్, పంచాయతీ విస్తరణ అధికారి చంద్రశేఖరం పాల్గొన్నారు.

# మరిడమ్మ సన్నిధిలో జిల్లా జడ్జి పూజలు



పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 28:
భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారిని పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) జడ్జి జి. చంద్రమౌళీశ్వరి శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జడ్జికి దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, నాగదేవర వెంకట శాస్త్రి, తదితరులు ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాన్ని వారికి అందజేశారు.

# పేకాటపై ఎస్సై నరసింహమూర్తి ముట్టడి

## 12 మంది అరెస్ట్



రాజవొమ్మంగి, పెన్ పవర్ జూన్ 28
రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరసింహమూర్తి నేతృత్వంలో పోలీసులు పేకాట నిర్వహిస్తున్న గుట్టును ఛేదించారు. తంటికొండ పంచాయతీ పరిధిలోని వట్టిగడ్డ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో 104 పేకాట ముక్కలు, రూ. 9,440 నగదు స్వాధీనం చేసుకున్నారు. చట్టానికి విరుద్ధంగా మద్యం, పేకాట వంటి కార్యకలాపాలు సాగితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నరసింహమూర్తి హెచ్చరించారు. "వీలైతే చేయండి" అన్న తత్వంతో కాకుండా, ప్రతి ఒక్కరూ చట్టాన్ని బాధ్యతగా గౌరవించాలి. అప్పుడే సమాజంలో శాంతి నెలకొల్పవచ్చు," అని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా చట్టం కఠినంగా అమలవుతుందని, అక్రమాలకు ఆస్కారం ఉండకూడదన్నదే పోలీసుల ధ్యేయమని ఎస్ఐ స్పష్టం చేశారు. ముందస్తుగా సేకరించిన నిఘా సమాచారం ఆధారంగా ఈ దాడిని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.

# బలరామ్మూర్తి త్వరగా కోలుకోవాలి

## -మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం



కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 28:
జిల్లా పోలీస్ సంక్షేమ సంఘం నాయకులు, పెద్దాపురం సబ్ డివిజన్ క్రైమ్ ఏ ఎస్ ఐ గంగిరెడ్డి బలరామ్మూర్తిని మాజీ మంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం శనివారం పరామర్శించారు. బలరామ్మూర్తి ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ముద్రగడ పద్మనాభం బలరామ్మూర్తిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడమే కాకుండా, త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. బలరామ్మూర్తి మా కుటుంబానికి మంచి ఆప్తుడని బలరాం త్వరగా కోలుకని యధాతథంగా సేవలు అందించాలని కోరారు. ఆయన వెంట గౌతు స్వామి, నరిసే శివాజీ, గణేశుల రాంబాబు, గణేశుల లక్ష్మణరావు పెంటకోట నాగబాబు తదితరులు ఉన్నారు.

### షెడ్యూలు తెగలవారికి అందించే

# సేవల గురించి అవగాహన కార్యక్రమం

టి.నరసాపురం, పెన్ పవర్, జూన్ 28:
గిరిజన సంక్షేమం ధర్తీ అబ జన్ భగీదరి అభియాన్ అవగాహన కార్యక్రమాన్ని టి.నర్సాపురం పంచాయతీ కృష్ణాపురంలో శనివారంఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూలు తెగలవారికి అందించే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం గిరిజనుల వద్ద నుండి ప్రత్యేక వినతులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.నగ రాజ కుమారి,తహసీల్దార్ టి.సాయి బాబా, ఏ ఓ జి.మణి కుమారి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో

# అంబాజీపేట క్రీడాకారిణి



**అంబాజీపేట, పెన్ పవర్ , జూన్ 28**

ఈనెల 23 25 తేదీలలో ఉత్తరాఖండ్ హరిద్వార్ లో జరిగిన జాతీయస్థాయి పోటీలలో అంబాజీపేట శ్రీనివాస టైక్వాండో క్లబ్ విద్యార్థినీ. జి .లాహితీ తేజ కాంస్య పతకం సాధించిందని సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. పతకం సాధించిన విద్యార్థిని ని మండల విద్యాశాఖ అధికారులు, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు. కె .సాయిరాం, పి డి. ఉమామహేశ్వరరావు , ఆదిలక్ష్మి , సూర్య కుమారీ , ప్రజా ప్రతినిధులు క్రీడాకారులు ఎస్ ఎం. సి. కమిటి చైర్మన్ పితాని త్రిమూర్తులు. వైస్ చైర్మన్ బండారు. అమ్మాజీ, సభ్యులు, కోచ్ భార్గవి శ్రీకళ భూషణం అభినందించారు.

# శ్రీషిర్డిసాయి స్కూల్ విద్యార్థికి అరుదైన అవార్డ్




**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 28:**

ఆలమూరు మండలంలోని చెముడులంక శ్రీషిర్డిసాయి స్కూల్ లో ఎనిమిదవ తరగతి చదువుచున్న మూలస్థాన అగ్రహారమునకు చెందిన ఇనపకోళ్ళ పట్టాభి కుమారుడు విజయ సతీష్ కుమార్ కు రాష్ట్రస్థాయిలో నేషనల్ ఇంగ్లీష్ ఒలింపెయిడ్ వారు నిర్వహించిన (మన సంస్కృతి) అంశముపై ఏర్పాటుచేసిన పరీక్షలో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు రావటంతో శనివారం తిరుపతిలో ఆ సంస్థ నిర్వహించిన కార్యక్రమములో విజయ సతీష్ కుమార్ కి 5000/- చెక్, ప్రశంశా పత్రముతో పాటుగా మెమొంటోను అందజేశారు. ఈ మేరకు పలువురు ఆ విద్యార్థిని అభినందించారు.

# పోలీసులకు అశ్రు నివాళులు

### ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ మృతి పట్ల సంతాపం



**ఆలమూరు,పెన్ పవర్, జూన్ 28**

విధి నిర్వహణలో భాగంగా నిందితుల అన్వేషణ కోసం వెళుతూ అసువులు బాసిన ఆలమూరు ఎస్సై ముద్దాల అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ కు మహిళా పోలీసులు శనివారం అశ్రునయనాలతో ఘన నివాళులు అర్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. పోలీస్ శాఖకు వన్నె తెచ్చిన వారిద్దరి మరణం తీరని లోటని వ్యాఖ్యానించారు. జిల్లా శాఖ అత్యుత్తమమైన మంచి అధికారులను కోల్పోయిందని ఆవేదన చెందారు. ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# మూలస్థానం వివోఏ అనారోగ్యంతో మృతి

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 28**

మండలంలోని మూలస్థానం అగ్రహారంలో డ్వాక్రా సంఘాల వివోఏగా పని చేస్తున్న దొండపాటి సువర్ణ(45) ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే శనివారం సాయంత్రం పరిస్థితి విషమించి ఆమె మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, భర్త ఉన్నారు. దీంతో వారి కుటుంబ సభ్యులకు ఎంపీడీవో ఏ.రాజు, ఏపిఎం ఎం.ధనరాజు, అకౌంటెంట్ నవీన్ కుమార్, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



# విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ

**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్-28:**

పోడూరు మండలం వేడంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల దుస్తులు పంపిణీ శనివారం జరిగింది. ఈ సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు మాట్లాడుతూ విద్యార్థులు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పాఠశాల కు బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యాభివృద్ధి కి తమ వంతు కృషి చెయ్యాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల చేరిక పట్ల ఎంతో శ్రద్ధ వహిస్తూ పాఠశాల స్థాయిని పెంచటానికి



కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు పెద్దిరాజును ఆయన అభినందించారు. టీడీపీ నాయకులు కొట్టి రామం మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల అభ్యున్నతికి విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకువస్తూ విద్యా వ్యవస్థ ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు కొండేటి ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ యడ్ల ప్రసాద్ టిడిపి, జనసేన నాయకులు కొల్లు వెంకట్రావు, దుప్పనపూడి సూర్య చంద్రరావు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, పోడూరి అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి పెద్దిరాజు, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కిర్రాబు గ్రామానికి సాగునీటి జీవనాధారంగా

# ఆనకట్ట నిర్మాణం అవసరం



**రాజవొమ్మంగి, పెన్ పవర్ జూన్ 28**

రంపచోడవరం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా, రాజవొమ్మంగి మండలంలోని కిర్రాబు గ్రామంలో ఆనకట్ట నిర్మాణం అత్యవసరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి.వర్షాభావ పరిస్థితుల్లో ఈ ప్రాంత రైతులు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగునీటి సరఫరా మెరుగవ్వాలంటే ఆనకట్ట నిర్మాణం కీలకమని వివరించారు. నీటి వనరుల సాధనతో పాటు వ్యవసాయ ఉత్పాదకత పెరగడం ద్వారా గ్రామాభివృద్ధికి ఇది మార్గదర్శకమవుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ప్రజాప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి అనుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

# కృష్ణాపురంలో గ్రామసభ

**టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 28:**

ఎంపీడీవో నాగ రాజకుమారి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బంజారా భజరంగీ బేరి సంఘం ఆధ్వర్యంలో మంచినీటి పైప్ లైన్, రోడ్లు డ్రైనేజీ, స్మశాన వాటిక, ప్రాథమిక పాఠశాల




అదనపు.భవనము, మినీ వాటర్ ట్యాంక్ మొదలగు సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగ రాజ కుమారి మాట్లాడుతూ గిరిజన గ్రామమైన కృష్ణాపురంలోని సమస్యలను పరిష్కరించి అభివృద్ధి దిశగా నడిపించే కార్యాచరణను తీసుకుంటామని గ్రామ ప్రజలకు తెలిపారు. సంఘ నాయకులు భూక్యా వేణుగోపాల్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి అయినా సరే కృష్ణాపురం గ్రామంలో రోడ్లు డ్రైనేజీ తాగునీరు పాఠశాల స్మశాన వాటిక లాంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని అధికారులు సత్వరమే గ్రామానికి కల్పించాలని కోరారు.సంఘ నాయకులు ధరావతు రవికుమార్ మాట్లాడుతూ గిరిజన శాసనసభ నియోజకవర్గమైన పోలవరంలో కృష్ణాపురం గ్రామం ఉన్నప్పటికీ గిరిజన కమిషన్ నుండి, ఐటీడీఏ నుండి వచ్చే ఎలాంటి నిధులు రావడంలేదని, ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని వాటిపై దృష్టి సారించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జరభల బాలాజీ, హసావత్ వెంకటేశ్వరరావు,ధరావత్ శివరామకృష్ణ,భూక్యా రమేష్. జరభల రామకృష్ణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఘన నివాళులు

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 28**

విధి నిర్వహణలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెంది అమరవీరులైన ఆలమూరు ఎస్సై ఎం అశోక్, కానిస్టేబుల్ బెల్సన్ జీవన్ లకు ఆలమూరులో ఘననివాళులు అర్పించారు. ఆలమూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ఏ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాపసభలో ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్




బ్లెసన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అశోక్, బ్లెసన్ సేవలను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఈ సందర్భంగా కొద్దిసేపు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాశీల్దార్ కేజే ప్రకాష్ బాబు,ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, ఎంఈఓ బి అప్పాజీ, ఏపీఓ అరుణ కుమారి, ఆలమూరు సాగునీటి సంఘాల డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి, నాయకులు ఈదల నల్లబాబు, ఈదల రాంబాబు,నెక్కంటి సూర్య ప్రకాష్ రావు, షేక్ షరీఫ్,వాసంశెట్టి సాయి,పలు శాఖలు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# విద్యార్థులకు నగదు బహుమతులు



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 28**

మండలంలోని సంధిపూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బిబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నగదు బహుమతులను అందజేశారు. 2022-2025 విద్యా సంవత్సరలలో పదో తరగతి పరీక్ష ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ. 5000, రూ.3000, రూ.2000 నగదు బహుమతులను బిబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు శివరామకృష్ణ దంపతులు అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు ఉన్నత విద్యా సహాయార్థం బిబిఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో 2016 నుండి ఈ నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు గ్రామస్తులు వారిని అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట భవాని,ఎంపిటిసి సభ్యులు తోలేటి సంతోషి ,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దొడ్డ రమేష్,గ్రామ పెద్దలు దొడ్డా సుబ్బారావు, పోలబత్తుల దుర్గాప్రసాద్, బొగడా అప్పారావు, సిద్దిరెడ్డి రాంబాబు,పామర్తి ఆంజనేయులు,తోట వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు మల్లిపూడి మూర్తి ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

# జీవన్ కుటుంబ సభ్యులకు ఏలూరు రేంజ్ ఐజి పరామర్శ



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 28**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ ఎస్.బ్లెస్సన్ జీవన్ కుటుంబ సభ్యులను ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి.అశోక్ కుమార్ శనివారం పరామర్శించారు. అలాగే కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీవన్ కు తల్లి, ఇద్దరు కవల సోదరులు ఉన్నారని ఆయన తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి అంశాన్ని వేగంగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ పరామర్శలో ఆయన వెంట డిఎస్పి సుంకర మురళీమోహన్, రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో సందర్శించి ఎస్సై అశోక్ కానిస్టేబుల్ జీవన్ చిత్రపటాల వద్ద నివాళులు అర్పించారు. అలాగే సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందజేశారు.

# చింతూరు సొసైటీ అధ్యక్షుడిగా సరియం చిట్టిబాబు నియామకం

### తెలుగుదేశం పార్టీ చింతూరు మండల కమిటీ

**చింతూరు, పెన్ పవర్, జూన్ 28:**

చింతూరు మండలంలోని పేగా పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నిబద్ధ కార్యకర్త శ్రీ సరియం చిట్టిబాబును చింతూరు సొసైటీకి అధ్యక్షుడిగా నియమించారు. పార్టీకి ఆయన చేస్తున్న సేవలు, ప్రజలలో ఉన్న నమ్మకం, నాయకత్వ నైపుణ్యం దృష్ట్యా ఈ బాధ్యతను అప్పగించినట్లు మండల కమిటీ పేర్కొంది. శ్రద్ధ, సదుద్దేశంతో కార్యకలాపాలు నిర్వహించే చిట్టిబాబు నేతృత్వంలో చింతూరు సొసైటీ అభివృద్ధికి నూతన దిక్సూచి అవుతుందని కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది. నియామకాన్ని పురస్కరించుకుని మండల స్థాయి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.



# మండల వ్యవసాయ అధికారిణిగా బాధ్యతలు స్వీకరణ



**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 27 :**

పెనుమంట్ర మండల వ్యవసాయ శాఖ అధికారిగా బోదేపు దేవి స్వరూప శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో భీమవరం మండల వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహించిన ఆమె, పదోన్నతి నేపథ్యంలో పెనుమంట్ర మండలానికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఇక్కడ వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేసిన అడబాల జోషిలా బదిలీలో భాగంగా నరసాపురం మండలానికి వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏఈఓలు ఎన్. సత్యనారాయణ, చింత దుర్గ భవాని, తదితర సిబ్బంది దేవి స్వరూపకు అభినందనలు తెలిపారు.

# వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా

## ఉత్సాహవంతులైన యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు

**కాకినాడ, జూన్ 28 పెన్ పవర్:**

జిల్లా కలెక్టరేట్ లోని వికాస కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ (సోమవారం) ఉదయం 9 గంటలకు భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాలో కృష్ణప్రభాస్ పేపర్స్ (ప్రైవేట్) లిమిటెడ్, వియాష్ లైఫ్ సైన్సెస్, జె.కె. ఫిన్నర్, లాక్సన్స్ బేబీ వరల్డ్, ఐసాన్ ఎక్స్పీరియన్సెస్, ఇసుజు మోటార్స్, డిక్సాన్ కంపెనీలు తదితర ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయి. ఈ సంస్థల్లో ట్రైనీ, మెకానికల్ ట్రైనీ, టెక్నీషియన్, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, స్టోర్ మేనేజర్, బొలెరో కార్ డ్రైవర్, టెలి సేల్స్ రిప్రెజెంటేటివ్ వంటి ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఈ ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ, డిప్లొమా, బి.టెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ళ లోపు అభ్యర్థులు అర్హులు. ఉద్యోగ రకం మరియు కంపెనీపై ఆధారపడి రూ.12,000/- నుండి రూ.25,000/- వరకు జీతం, అదనంగా ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు లభిస్తాయి. అదే విధంగా డీ.డీ.యు.జి.కె.వై స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా టు వీలర్ టెక్నీషియన్, లాజిస్టిక్స్ రంగాల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యో గావకాశాలను కల్పించనున్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యం కూడా అందిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో కలెక్టరేట్ వికాస కార్యాలయానికి 30వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావలసిందిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావు తెలిపారు. మరిన్ని వివరాలకు 7799376222 వికాస్ జాబ్స్.కం వెబ్‌సైట్‌ను సంప్ర దించాలని సూచించారు.

# పంచాయతీ కార్యదర్శులకు ఐవిఆర్ఎస్ కాల్స్ నుండి మినహాయింపు ఇవ్వాలి

## పెద్దాపురం మండల కార్యదర్శుల నిరసన

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 28:**

పెద్దాపురం మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు ఐవిఆర్ఎస్ కాల్స్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించి, కలెక్టరేట్ బయట నిరసన వ్యక్తం చేశారు. కార్యదర్శులు



మాట్లాడుతూ, ఉదయం 6 గంటలకు విధులకు హాజరై పారిశుద్ధ్య పనులను తనిఖీ చేయాలి అనే ఆదేశాలు తగవని, ఇది భారంగా మారిందని పేర్కొన్నారు. ఉదయం 6 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరంతరంగా పనిచేయడం వల్ల తీవ్ర ఒత్తిడి, ఆందోళనతోపాటు ఇంటివేళా పనులు కూడా చేసుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళా కార్యదర్శులకు ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరమని తెలిపారు. అంతేకాకుండా, ప్రతిభ చూపని వారిపై నోటీసులు జారీ చేయడం కూడా తగదని, కార్యదర్శులను ఇబ్బంది పెట్టే చర్యలను తక్షణమే నిలిపి వేయాలని వారు జిల్లా అధికారులను కోరారు. ఈ నిరసనలో పెద్దాపురం మండల పరిధిలోని పలు గ్రామ పంచాయ తీల కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వానపల్లిలో దారుణం

## కత్తి దాడిలో యువకుడికి తీవ్ర గాయం

## పరిస్థితి విషమం



**కొత్తపేట, పెన్ పవర్,జూన్28**

కొత్తపేట మండలం వానపల్లి మర్రివారిపేటలో శనివారం రాత్రి దారుణం ఛోటుచేసుకుంది. భార్య గురించి తప్పుగా మాట్లాడాడని పితానిసతీష్ అనే వ్యక్తి పై భర్త మానుపాటి రాజేష్ కత్తితో దాడి చేసాడు,దీంతో మెడ భాగం బలంగా తెగటంతో పరిస్థితి



విషమంగామారిందని. కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజేష్ ని అదుపులో తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలయవలసిఉంది.

# కోనసీమలో అనుమతుల్లేని ఆక్వాకల్చర్

## రైతు భూముల్లోకి తవ్వకాలు -అధికారులకు రైతులు వినతులు సమర్పించినప్పటికి ఆగని తవ్వకాలు

**అమలాపురం, పెన్ పవర్ జిల్లా బ్యూరో ఇంచార్జ్,జూన్ 28:**

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం కిత్తనచెరువులో ఒక రైతు తన కుటుంబ భూములకు తూర్పు వైపున జరుగుతున్న అనధికారిక తవ్వకాలపై అధికారులకు ఫిర్యాదు చేశాడు. అనుమతి లేకుండా చేపల సాగు కోసం చేపట్టిన తవ్వకాలు తమ భూముల్ని, పంటలను, కొబ్బరి తోటలను నాశనం చేశాయని ఆయన ఆరోపించారు. రైతు సత్తి శ్రీనివాసరావు కుటుంబానికి సంబంధించి 2.6 ఎకరాల పంట భూమి ఉంది. ఇందులో సత్తి దుర్గా ఉమా మహేశ్వరి దేవి (భార్య) – ఖాతా నెం: 2396,



సర్వే నెం: 501/4 – 0.5 ఎకరాలు శ్రీమతి సత్తి లక్ష్మీ ప్రసన్న (కూతురు) – ఖాతా నెం: 2398, సర్వే నెం: 502/1, 501/4 – 1.5 ఎకరాలు సత్తి తులసి సత్య ఫణీంద్ర (కొడుకు) – ఖాతా నెం: 2397, సర్వే నెం: 502/1, 501/4 – 0.65 ఎకరాలు భూములకు తూర్పు వైపున ఉన్న పొరుగుభూమి యజమాని చికట్ల శ్రీకృష్ణ నాలుగు తవ్వ యంత్రాలతో అనధికారికంగా తవ్వకాలు చేపట్టారని శ్రీనివాసరావు ఆరోపించారు. పలుమార్లు వ్యక్తిగతంగా కాల్ చేసి నిలిపివేయమని కోరినప్పటికీ స్పందన లేదన్నారు. మిత్రుల ద్వారా అభ్యంతరం తెలియజేసినప్పటికీ పనులు



రాత్రింబగళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే వారు తమ భూమిలోకి మట్టిని జల్లి సుమారు 72 కొబ్బరి చెట్లకు నష్టం కలిగించినట్లు పేర్కొన్నారు. ఈమేరకు తవ్వకాల ఫోటోలు, ఆధారాలతోపాటు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ మరియు ఫిషరీస్ ఆఫీసర్ లకు అధికారికంగా వినతిపత్రాన్ని సమర్పించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. తవ్వకాన్ని తక్షణమే ఆపించాలని వాటర్ ట్యాంక్ నింపకుండా నిరోధించాలని, భూమికి, పంటలకు జరిగిన నష్టానికి పరిహారం కోరుతూ ఆయన డిమాండ్ చేశారు. స్థానికంగా ఇటీవలి కాలంలో ఇటువంటి భూ దుర్వినియోగ ఘటనలు పెరుగుతున్నాయి రైతులందరూ ఉన్నత అధికారులు కి ఎన్ని సార్లు అర్జీలు సమర్పించిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. సత్తి శ్రీనివాస్ రావు ఉప్పలగుప్తం మండల తహశీల్దార్ కి ఇచ్చిన ఫిర్యాదు పై కిత్తనచెరువు విఆర్ఓ సూర్య కుమారి తవ్వకాలు చేపట్టిన భూముల్ని పరిశీలన చేసి పై అధికారులకి నివేదిక సమర్పిస్తామన్నారు.

# కాంగ్రెస్ ను గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి

## వైయస్ షర్మిల



**అమలాపురం పెన్ పవర్ జూన్ 28**

అమలాపురంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల కు పాల్పడుతుందని వాటిపై పోరాటం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆదేశించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై ఆమె సమీక్షిస్తూ ప్రతి ఒక్కరిని విషయాలు అడిగి తెలుసుకున్నారు.. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిడుగు రుద్రరాజు.. జిల్లా పార్టీ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు, ఏపీ పీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, మాజీ కేంద్రమంత్రి పల్లం రాజు, పెనమత్స జగ్గప్ప రాజు,జీవి హర్ష కుమార్. కామన ప్రభాకర్ రావు, అయితా బత్తుల సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -గెద్దనాపల్లి ప్రాధమిక ఆరోగ్య వైద్యాధికారిగణి ప్రశాంతి

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 28:**

ప్రస్తుత వర్షా కాలంలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా సీజన్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గెద్దనాపల్లి వైద్యాధికారిణి ప్రశాంతి తెలియజేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్యాధికారిణి ప్రశాంతి పత్రికా ముఖంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులు పట్ల పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యురాలు శైలజ, డాక్టర్ అభిషేక్ శైలజ సర్పంచ్ మొల్లేటి గంగాభవాని గంగాధర్ పాల్గొన్నారు.



# తడి, పొడి చెత్త తో సేంద్రీ ఎరువు తయారి



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్28**

ఇళ్లలో వివిద పదార్ధాలను వినియోగించిన అనంతరం తడి, పొడి చెత్తలను వేరువేరుగా ఉంచి, పంచాయతీ పారిశుద్ధ్య వాహనం వచ్చిన సమయంలో అందించాలని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీ అధికారిణి శాంతాలక్ష్మి అన్నారు. మాచవరంలో ఇన్ చార్జి ఎంపీడీఓ జి.భీమారావు అధ్యక్షతన తడి, పొడి చెత్తపై శనివారం అవగాహణ సదస్సు నిర్వహించారు. గ్రామంలో ఇళ్లకు వెళ్లి తడి, పొడి చెత్తలను వేరు చేయడం వల్ల ఉపయోగాలను వివరించారు. ప్రతీ ఇంటికి రెండు ప్లాస్టిక్ డస్ట్ బిన్ లను ఇచ్చారని వాటిలో తడి, పొడి చెత్తలను వేయాలన్నారు. తడి, పొడి చెత్త వల్ల సేంద్రీయ ఎరువుల తయారికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, కార్యదర్శి కె.సత్యనారాయణ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలు పై పోరాడుతాం

## కాంగ్రెస్,పార్టీ మండల అధ్యక్షులు అండిమేని లీలాకృష్ణ

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.28**

పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి,కు జిల్లా అధ్యక్షులు శతకం బుల్లి బాబు,తో కలిసి ఇక్కడ పరిస్థతులను తెలియజేయడం జరిగిందని వరరామచంద్రాపురం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండిమేని లీలాకృష్ణ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. శనివారం రాజమహేంద్రవరం నగరంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల,నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముంపు మండలాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించామని తెలిపారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం జరిగేవరకు పోరాటం చేద్దామని,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,మాట ఇవ్వడం జరిగిందని, తెలిపారు. ప్రజలకు న్యాయం జరగక పోతే ఉద్యమాన్ని చేసేందుకు కూడా వెనుకాడ బోమని చెప్పారని,ఆయన తెలియ జేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుతో కలిసి నిర్వాసితుల పరిస్థితి క్షుణ్ణంగా వివరించడం జరిగిందని తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని నిర్వాసితులను ఏ ప్రభుత్వం పట్టించు కోవట్లేదని వారికి అన్ని రకాలుగా సహాయ



సహకారాలు అందించి వారికి చట్ట ప్రకారం రావలసిన ప్రతి పరిహారం అందించడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అన్నారని, ఒక ప్రకటలో తెలిపారు నిర్వాసితుల పై చర్చల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఈ వ్యాఖ్యలు చేశారని మండల అధ్యక్షుడు లీలా కృష్ణ తెలియజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి,ముంపు మండలాల ప్రజల బాధలను వివరించడం జరిగిందని,మూడేళ్ళ క్రితం వేసిన నోటిఫికేషన్ కు ఈ రోజు వరకు పరిహారం ఇవ్వని పరిస్థితి ఉందని,ముఖ్యంగా 18 ఏళ్ల యువతీ యువకులకు అన్యాయం జరుగుతుందని సర్వేలతో కాలం గడపడం తప్ప నోటిఫికేషన్ వేసిన తర్వాత మూడుసార్లు వరదలు వచ్చి ప్రజలు మునిగి ఆర్థికంగా నష్టపోతున్న సర్వేలతో కాలం గడపడం తప్ప పరిహారం ఇప్పటి వరకు ఇవ్వలేదని గతంలో పునరావాసం కోసం నిర్మించిన గృహాలు కూడా పూర్తిగా నిర్మాణం కానీ పరిస్థితి ఈ మండలాల్లో కనిపిస్తుందని వచ్చే వరదల్లో ఎక్కడికి పోవాలో తెలియక అయోమయంలో నిర్వాసితులు ఉన్నారని బాధితుల పక్షాన నిలబడి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని,ప్రజల పక్షాన పేద ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని రాష్ట్ర అధ్యక్షులు భరోసా ఇచ్చారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు లీలా కృష్ణ తెలిపారు.

# కర్తవ్య నిర్వహణలో పోలీసుల మృతి బాధాకరం

## వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి సంతాపం



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 28**

కర్తవ్య నిర్వహణలో వెళుతూ కారు ప్రమాదంలో పోలీసులు మృతి చెందడం చాలా భాదాకరమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వ్యాఖ్యానించారు. మండల కేంద్రమైన ఆలమూరులో కానిస్టేబుల్ ఎస్.బ్లెస్సన్ జీవన్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి శనివారం పరామర్శించారు. కుటుంబసభ్యులైన తల్లి హెప్సిబా, సోదరుడు ప్రిన్స్ ఆదిత్య, అలెక్స్‌లకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్యపడవద్దని అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం బ్లెస్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కొద్దిసేపు మౌనం పాటించారు. అలాగే నరసాపురంలోని రుస్తుంబాదాలో మృతుడు ఎస్సై ఎం,అశోక్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎస్సై అశోక్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సర్పంచ్ నేలపూడి లావణ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు, వైస్ ఎంపీపీ వాసంశెటి దుర్గా భవానీ, జొన్నాడ ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్‌రెడ్డి, షేక్ షరీఫ్, నాతి కుమార్ రాజా, వాసంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్యేక అలంకరణలో మార్టేరు శ్రీ వెంకటేశ్వరుడు

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్ 28 :**

మండలంలోని మార్టేరు గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేకంగా సుప్రభాత సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వైభవంగా అలంకరించి,



సుదర్శన విష్ణుసాల గ్రామాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం బద్రీనాథ్ నుండి తెప్పించిన బద్రీనారాయణుడి అభిషేక జలాన్ని భక్తులకు తీర్థంగా పంపిణీ చేశారు. నిత్యం భక్తులు స్వామివారి దర్శనానికి విచ్చేస్తున్నారని దేవస్థాన చైర్మన్ చిన బాబు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు తనవంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

# సిటి కేబుల్ కార్యాలయంలో విద్యుత్ ప్రమాదం

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 28**

పుల్లేటికుర్రులో శనివారం తెల్లవారుజామున ఓ సిటీ కేబుల్ కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలి బూడిదయింది. ఈ ప్రమాదంలో రూ.10లక్షలు ఆస్థి నష్టం వాటిల్లింది. స్థానిక వీఆర్వో కొత్తపల్లి కృష్ణమూర్తి డాబా ఇంటిలో కింద భాగంలో నిర్వహిస్తున్న సిటీ కేబుల్ కు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయింది. దాంతో సిటీ కేబులు సంబంధించి రూ.10లక్షల విలువ చేసే యంత్ర పరికరాలు, సెటప్ బాక్సులు అగ్నికి ఆహుతయ్యాయి. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానాకి చేరుకుని మంటలను అదుపు చేశారు. కాగా పై అంతస్తులో ఉన్న వారికి ఎటువంటి ప్రమాదం సంభవించకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనా స్థలాన్ని సర్పంచ్ జల్లి బాలరాజు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మిపతి పరిశీలించారు.



# నెట్ ప్రాక్టీసుకు బుమ్రా హాజరు...

# రెండో టెస్టు ఆడతాడా?

- రెండో టెస్టుకు ముందు టీమిండియా ప్రాక్టీస్‌లో చేరిన జస్ప్రీత్ బుమ్రా
- శనివారం నెట్స్‌లో తీవ్రంగా బౌలింగ్ చేసిన బుమ్రా, ప్రసిద్ధ్, సిరాజ్
- హెడింగ్లీలో ఓటమి తర్వాత జట్టులో పెరిగిన కసి
- పనిభారం కారణంగా బుమ్రా తుది జట్టు ఎంపికపై ఇంకా అనిశ్చితి
- సిరీస్ ఫలితంతో సంబంధం లేకుండా బుమ్రా ఎంపికపై నిర్ణయమన్న కోచ్ గంభీర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఓటమి పాలైన టీమిండియాకు కీలకమైన రెండో టెస్టుకు ముందు పెద్ద ఊరట లభించింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా శనివారం నెట్ ప్రాక్టీసుకు హాజరయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టు కోసం జరుగుతున్న సన్నాహాల్లో భాగంగా అతను నెట్స్‌లో బౌలింగ్ చేయడంతో జట్టు బౌలింగ్ విభాగంపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. హెడింగ్లీలో జరిగిన తొలి టెస్టులో ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయి 0-1తో వెనుకబడిన భారత్, రెండో టెస్టు కోసం శుక్రవారం నుంచే కసరత్తులు ప్రారంభించింది. అయితే, తొలి రోజు ప్రాక్టీస్ సెషన్‌కు బుమ్రా, మరో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ దూరంగా ఉండటంతో వారి ఫిట్‌నెస్‌పై అనుమానాలు తలెత్తాయి. దానికి తోడు బుమ్రాకు పనిభారం తగ్గించడానికి, రొటేషన్ విధానంలో భాగంగా రెండో టెస్టుకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరిగింది. అయితే, శనివారం నాటి ప్రాక్టీస్‌తో ఆ అనుమానాలకు తెరపడింది. బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్ ముగ్గురూ నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేయడంతో జట్టులో కొత్త ఉత్సాహం నెలకొంది. తొలి రోజు బ్యాటింగ్‌పై దృష్టి పెట్టిన సిరాజ్, రెండో రోజు బౌలింగ్‌కు పదునుపెట్టాడు. బ్యాటర్ల విషయానికొస్తే, తొలి టెస్టులో అరంగేట్రం చేసిన సాయి సుదర్శన్ శనివారం నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసిన వారిలో మొదటివాడిగా నిలిచాడు. మరోవైపు, కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్-కెప్టెన్ రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ శనివారం నాటి శిక్షణా శిబిరానికి దూరంగా ఉన్నారు. వీరంతా శుక్రవారం నెట్స్‌లో సుదీర్ఘంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడమే ఇందుకు కారణం. బుమ్రా తిరిగి ప్రాక్టీస్‌లో పాల్గొనడం జట్టుకు సానుకూల సంకేతమే అయినప్పటికీ, ఎడ్జ్‌బాస్టన్ టెస్టు తుది జట్టులో అతని స్థానంపై ఇంకా స్పష్టత రాలేదు. తొలి టెస్టులో ఏకంగా 44 ఓవర్ల పాటు శ్రమించిన 31 ఏళ్ల బుమ్రాపై పనిభారం పెరగకుండా చూసేందుకు యాజమాన్యం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సిరీస్‌లోని ఐదు టెస్టుల్లో కేవలం మూడింటిలోనే అతడిని ఆడించాలని భావిస్తున్నట్లు సమాచారం. హెడింగ్లీ ఓటమి అనంతరం మాట్లాడిన హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, సిరీస్ ఫలితంతో సంబంధం లేకుండా బుమ్రా ఎంపికపై ప్రతీ మ్యాచ్‌కు ముందు ప్రత్యేకంగా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రస్తుతం బౌలింగ్‌పై పూర్తిస్థాయిలో దృష్టి సారించిన టీమిండియా, ఎడ్జ్‌బాస్టన్‌లో విజయం సాధించి సిరీస్‌ను సమం చేయాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం తమ ప్రధాన పేసర్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని జట్టు ఆశిస్తోంది.

# శ్రీలంక చేతిలో ఘోర ఓటమి.. టెస్ట్ కెప్టెన్సీ నుంచి వైదొలిగిన శాంటో





**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంక తో రెండో టెస్టులో ఓటమి తర్వాత బంగ్లాదేశ్ టెస్ట్ కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో తన సారధ్య బాధ్యతలకు రాజీనామా చేశాడు. కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్టు శనివారం (జూన్ 28) అధికారికంగా ప్రకటించాడు. టెస్ట్ కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలనే తన నిర్ణయాన్ని "కొన్ని రోజుల క్రితమే" బీసీబీ క్రికెట్ ఆపరేషన్స్ విభాగానికి తెలియజేసినట్లు నజ్ముల్ హుస్సేన్ శాంటో తెలిపారు. ఇటీవలే శాంటోను వన్డే కెప్టెన్ నుంచి తొలగించి అతని స్థానంలో మెహిదీ హసన్ మిరాజ్‌ను నియమించారు. టెస్ట్ కెప్టెన్ కు కూడా గుడ్ బై చెప్పడంతో మెహిదీ హసన్ మిరాజ్ కు టెస్ట్ నాయకత్వ బాధ్యతలను అప్పజెప్పే అవకాశం ఉంది. "టెస్ట్ ఫార్మాట్‌లో నేను ఇకపై కెప్టెన్‌గా కొనసాగాలనుకోవడం లేదు. జట్టు శ్రేయస్సు కోసమే నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. మూడు ఫార్మాట్లకు ముగ్గురు వేర్వేరు కెప్టెన్లు ఉండటం 'సమంజసమైనది కాదు. నా నిర్ణయం జట్టుకు సహాయపడుతుందని నేను భావిస్తున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా నేను డ్రెస్సింగ్ రూమ్‌లో భాగమయ్యాను. ఇది నా వ్యక్తిగత నిర్ణయం. ముగ్గురు వేర్వేరు కెప్టెన్లు జట్టులో ఉండడం కష్టమని నేను భావిస్తున్నాను".అని లంక చేతిలో ఓటమి తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో శాంటో అన్నాడు. శాంటో రెండో టెస్టులో విఫలమైనా.. తొలి టెస్టులో అదరగొట్టాడు. రెండు ఇన్నింగ్స్ ల్లో సెంచరీలు చేసి చరిత్ర సృష్టించాడు. ఇకపై శాంటో ప్లేయర్ గా మాత్రమే జట్టులో కొనసాగనున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే కొలంబో వేదికగా సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్ లో శ్రీలంకపై బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 78 పరుగుల తేడాతో ఓడిపోయింది. 6 వికెట్ల నష్టానికి 115 పరుగులతో నాలుగో రోజు ఆట ప్రారంభించిన బంగ్లాదేశ్ మరో 18 పరుగులు జోడించి చివరి నాలుగు వికెట్లను కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్ లో బంగ్లాదేశ్ 247 పరుగులు చేసింది. అనంతరం శ్రీలంక తమ తొలి ఇన్నింగ్స్ లో 458 పరుగుల భారీ స్కోర్ చేసి 211 పరుగుల లీడ్ సంపాదించింది. రెండో ఇన్నింగ్స్ లో బంగ్లాదేశ్ 133 పరుగులకు ఆలౌటైంది.

# మూడేళ్ళలో మూడు సర్జరీలు: బంగ్లా సిరీస్‌కు సూర్య డౌట్.. టీమిండియా టీ20 కెప్టెన్‌గా అక్షర్ పటేల్






**హైదరాబాద్ పెన్ పవర్:** ఆగస్టు నెలలో భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ గడ్డపై వన్డే, టీ20 సిరీస్ ఆడనుంది. ఈ పర్యటనలో భాగంగా మొత్తం మూడు వన్డేలతో పాటు మూడు టీ20 మ్యాచ్ లు ఆడనుంది. ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా బంగ్లాదేశ్ కు వెళ్తుంది. ఆగస్టు నెలలో బంగ్లాదేశ్ తో జరగబోయే టీ20 సిరీస్ కు టీ20 కెప్టెన్ సూర్య దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూర్య కుమార్ వరుస సర్జరీలతో ఇబ్బందిపడుతున్నాడు. గురువారం (జూన్ 26) జర్మనీలోని మ్యూనిచ్‌లో సూర్య స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్ విజయవంతంగా ముగిసింది. 'కుడి వైపు పొత్తి కడుపులో ఉన్న హెర్నియాకు డాక్టర్లు విజయవంతంగా సర్జరీ చేశారు. మూడేళ్లలో సూర్యకుమార్‌కు ఇది మూడో సర్జరీ. 2023లో చీలమండకు ఆపరేషన్ చేయించుకున్న అతను 2024లోనూ స్పోర్ట్స్ హెర్నియాకు చికిత్స తీసుకున్నాడు. సర్జరీ చేయడంతో ఈ టీమిండియా టీ20 కెప్టెన్ ఎప్పుడు పూర్తిగా కోలుకుంటాడో ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఈ ఆపరేషన్ తర్వాత రెండు వారాల్లో బెంగళూరులోని ఎన్‌సీఏలో రిహాబిలిటేషన్ మొదలుపెట్టనున్నాడు. బంగ్లాదేశ్ తో సిరీస్ కావడంతో ఈ సిరీస్ సమయానికి కోలుకున్నా సూర్యకు రెస్ట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే ప్రస్తుతం భారత జట్టుకు వైస్ కెప్టెన్ గా ఉన్న అక్షర్ పటేల్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టవచ్చు. ఈ ఏడాది ప్రారంభంలో ఇంగ్లాండ్ తో జరిగిన టీ20 సిరీస్ కు అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్ గా ఎంపికయ్యాడు. ఒకవేళ అక్షర్ కాకపోతే శుభమాన్ గిల్ కెప్టెన్ గా జట్టును నడిపించవచ్చు. ఆగస్టు 26న బంగ్లాదేశ్‌తో మూడు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. 2026 లో భారత్ వేదికగా టీ20 వరల్డ్ కప్ జరగనుండడంతో ఈ సిరీస్ కు భారత క్రికెట్ జట్టు పూర్తి స్థాయి జట్టుతోనే బరిలోకి దిగే అవకాశం ఉంది. మూడు మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి మ్యాచ్ ఆగస్ట్ 26 న చట్టోగ్రామ్ వేదికగా జరుగుతుంది. ఆగస్టు 29, ఆగస్టు 31 న వరుసగా రెండు, మూడు టీ20 మ్యాచ్ లు జరుగుతాయి. ఆగస్టు 17 నుంచి 23 మధ్యలో మొదటగా వన్డే సిరీస్ జరుగుతుంది.

**2025లో బంగ్లాదేశ్ పర్యటనకు భారత జట్టు షెడ్యూల్:**

ఆగస్టు 17.. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్.. తొలి వన్డే.. మీర్పూర్
ఆగస్టు 20.. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్.. రెండో వన్డే.. మీర్పూర్
ఆగస్టు 23.. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్.. మూడో వన్డే.. చట్టోగ్రామ్
ఆగస్టు 26 భారత్ వర్సెస్ బంగ్లాదేశ్.. తొలి టీ20.. చట్టోగ్రామ్
ఆగస్టు 29 భారత్ వర్సెస్ బంగ్లాదేశ్.. 2వ టీ20.. మీర్పూర్
ఆగస్టు 31 భారత్ వర్సెస్ బంగ్లాదేశ్.. 3వ టీ20.. మీర్పూర్



ఆకాంక్ష శర్మ తన గ్లామర్ డోస్ పెంచింది

# ఖైదీ2లో దిల్లీకి భార్యగా ఆ స్టార్ హీరోయిన్?



కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఖైదీ సినిమా ఎంత పెద్ద హిట్టైందో తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్ గా ఖైదీ2 రాబోతుండగా, ఆల్రెడీ ఆ మూవీ కోసం ఆడియన్స్ ఎంతో ఎగ్జైటెడ్ గా ఉన్నారు. అయితే ఖైదీ2 లో సౌత్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి నటించే అవకాశాలున్నట్టు వార్తలు వస్తుండటంతో ఖైదీ2 పై ఉన్న అంచనాలు ఇంకాస్త పెరిగాయి. అనుష్క ఖైదీ2 లో నటిస్తుందని వార్త అలా వచ్చిందో లేదో వెంటనే ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అయిపోయింది. ఖైదీ2లో అనుష్క దిల్లీ భార్యగా మరింత పవర్‌ఫుల్ రోల్ లో నటించనుందనే వార్త ఇప్పుడు కోలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. అయితే ఇన్ని వార్తలొస్తున్నప్పటికీ ఈ విషయంలో నిర్మాతల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వచ్చింది లేదు. కాబట్టి ఖైదీ2లో అనుష్క నటిస్తుందనే వార్త ఇప్పటికైతే కేవలం ఊహాగానాలు మాత్రమే. ఖైదీ2లో అనుష్క క్యారెక్టర్ చాలా స్పెషల్ గా ఉండటంతో పాటూ, ఆ క్యారెక్టర్ కేవలం సపోర్టింగ్ రోల్ లా ఉండదని మొదట్లో వార్త రాగా, తర్వాత ఆ న్యూస్ వైరలైంది. అనుష్క మాత్రమే కాదు, ఖైదీ2లో మరికొన్ని క్యామియోలు కూడా ఆడియన్స్ ను ఆశ్చర్యపరచనున్నట్టు తెలుస్తున్నాయి. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ఖైదీ2 సినిమాలో విక్రమ్, రోలెక్స్ గా కమల్ హాసన్, సూర్య కూడా జతకట్టే అవకాశాలున్నట్టు టాక్ వినిపిస్తోంది. నిజంగానే వీరంతా ఖైదీ2 లో నటిస్తే ఈ సినిమా సౌత్ ఇండియన్ సినిమాలోనే అతి పెద్ద సినిమాగా మారే అవకాశముంది.

అయితే అనుష్క, కార్తీ కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోవడం ఇది మొదటిసారేం కాదు. గతంలో వీరిద్దరూ కలిసి అలెక్స్ పాండియన్ లో నటించారు. ఆ తర్వాత కార్తీ నటించిన శకుని, ఊపిరి సినిమాల్లో అనుష్క స్పెషల్ క్యామియో చేశారు. ఇప్పుడు ఖైదీ2లో వీరిద్దరూ కలిసి నటిస్తే అది సినిమాకు మంచి హైప్ ను తీసుకురాగలదు. అయితే అనుష్క ఖైదీ2 చేస్తున్నారా లేదా అనేది మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు క్లారిటీ రాదు. అనుష్క ఖైదీ2 చేసినా చేయకపోయినా ఆమె కెరీర్ మాత్రం చాలా స్ట్రాంగ్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఘాటి చేస్తున్న అనుష్క ఆ సినిమాను జులై 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ గా రాబోతున్న ఈ సినిమాలో అనుష్క క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుందని ఆల్రెడీ రిలీజైన టీజర్ చూస్తుంటే తెలుస్తోంది. ఘాటితో పాటూ మలయాళ సినిమా కథనర్ లో కూడా అనుష్క ఓ కీలక పాత్ర చేస్తున్నారు.



పాలక్ తివారీ తన స్టైల్‌పై గందరగోళం లో ఉన్నారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com